సాక్షి 24/7
కామారెడ్డి
మంగళవారం 29-8-2017

- శిథిలావస్థకు చేరిన భవనాలు
- కాలం చెల్లిన గదుల్లోనే బోధన
- వర్షానికి తడిసిన గోడలు
- తప్పనిసరి పరిస్థితుల్లో శిథిల గదుల్లోనే చదువులు
- ఎప్పుడు కూలుతాయోనని ఆందోళన
- పట్టించుకోని అధికారులు

జిల్లాలో చాలాచోట్ల సర్కారు బడులు శిథిల గదుల్లోనే కొనసాగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గోడలు తడిసిపోయి ఉన్నాయి. అదనపు గదులు లేకపోవడంతో వాటిలోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు భయం భయంగా గడుపుతున్నారు.
సాక్షి, కామారెడ్డి



భూంపల్లిలో పైకప్పు పెచ్చులూడిన దృశ్యం

భూంపల్లి పాఠశాలపైన మొలిచిన పిచ్చిమొక్కలు





భవానీపేటతండాలో శిథిలావస్థకు చేరిన గదిలో పాఠాలు చెబుతున్న టీచర్

మాచారెడ్డి మండలం భవానీపేట తండాలో ఉన్న పాఠశాల గదులు శిథిలావస్థకు చేరాయి. పై కప్ప శిథిలమై ఊరుస్తోంది. ఇటీవల కురిసిన వర్షంతో గదుల నిండా నీళ్లు చేరాయి. అదనపు గదులు లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందికర పరిస్థితుల్లోనే బడిని నడిపించాల్సి వస్తోంది. పైకప్పను చూస్తూ భయంభయంగా పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి ఉంది.

బడిలో భయం భయంగా

- వివరాలు 2లో ▸

నగర పంచాయతీనే!

- బాన్సువాడ పంచాయతీ తీర్మానం
- విలీనానికి తాడ్కోల్, సోమేశ్వర్ గ్రామాల విముఖత
- బల్దియా ఏర్పాటుపై సన్నగిల్లిన ఆశలు

బాన్సువాడను బల్దియాగా మార్చాలన్న డిమాండ్ నెరవేరేలా కనిపించడం లేదు. అఖిలపక్షం మద్దతు తెలిపినా.. బాన్సువాడలో విలీనానికి శివారు గ్రామాలు సుముఖంగా లేకపోవడంతో మున్సిపాలిటీ ఏర్పాటు ప్రయత్నాలు ముందుకు సాగడం లేదు. దీంతో ఆశలు చాలించుకున్న పంచాయతీ పాలకవర్గం నగర పంచాయతీగా మార్చాలని తీర్మానం చేసి, కలెక్టర్‌కు పంపించింది. బాన్సువాడ :

- వివరాలు 2లో ▸



అంగన్‌వాడీలకు 'రేషన్' బియ్యం

- కేంద్రాలకు సమీపంలోని రేషన్ షాపుల ద్వారా సరఫరా
- వచ్చే నెల నుంచి కొత్త విధానం
- జిల్లాలో 1,193 కేంద్రాలకు 739 క్వింటాళ్ల బియ్యం..

సాక్షి, కామారెడ్డి:

ఆరోగ్యలక్ష్మి పథకం అమలు కోసం అంగన్‌వాడీ కేంద్రాలకు ఇకపై రేషన్ దుకాణాల ద్వారా బియ్యం సరఫరా కానుంది. సెప్టెంబర్ నుంచే ఈ విధానం అమలులోకి రానుంది. గతంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఏజెన్సీల ద్వారా బియ్యం, ఇతర సరకులు

- మిగతా 2లో.. ▸



అంగన్‌వాడీలకు ‘రేషన్’ బియ్యం

▶మొదటిపేజీ తరువాయి

సరఫరా చేసేవారు. ఏజెన్సీల ద్వారా బియ్యం సరఫరా చేయడం వల్ల నాణ్యత కరువవుతోందంటూ వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ప్రతినెల 10 వ తేదీలోగా అంగన్‌వాడీ కేంద్రాలకు రేషన్ షాపుల ద్వారా బియ్యం సరఫరా చేయాలని నిర్ణయించారు. ఆయా కేంద్రాలకు చెందిన టీచర్లు రేషన్ షాపులకు వెళ్లి బియ్యం తీసుకోవాల్సి ఉంటుంది.

జిల్లాలో అంగన్‌వాడీలు ఇలా..

జిల్లాలో ఐసీడీఎస్ పరిధిలో కామారెడ్డి, దోమకొండ, ఎల్లారెడ్డి, బాన్సువాడ, మద్నూర్ ప్రాజెక్టుల పరిధిలో 1,038 అంగన్‌వాడీ కేంద్రాలు, 155 మినీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఆరోగ్యలక్ష్మి పథకంలో 7,465 మంది గర్భిణులు, 5,814 మంది బాలింతలు, 49,001 మంది ఆరేళ్లలోపు పిల్లలు లబ్ధిపొందుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతలకు 25 రోజుల పాటు పౌష్టికాహారం అందిస్తారు. వీరికోసం ప్రతి నెల అంగన్‌వాడీలకు 739 క్వింటాళ్ల బియ్యం సరఫరా అవుతున్నాయి. వినియోగించిన బియ్యానికి సంబంధించి ప్రతి నెల ఎనిమిదో తేదీలోపు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తారు. దానికి అనుగుణంగా బియ్యం సరఫరా అవుతాయి.

అంగన్‌వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్న రేషన్‌షాపుల వివరాలను ఇప్పటికే సేకరించిన ఐసీడీఎస్ అధికారులు.. కేంద్రాల వారీగా సరఫరా చేయాల్సిన బియ్యం కోసం పౌరసరఫరాల శాఖ అధికారులకు నివేదిక అందించారు. సెప్టెంబర్ నుంచి రేషన్ షాప్‌ల ద్వారానే బియ్యం సరఫరా కానున్నాయి. కాగా రేషన్‌షాపుల ద్వారా బియ్యం సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని, గతంలోలాగే ఏజెన్సీల ద్వారా అందించాలని సీఐటీయూ నేతలు కోరుతున్నారు.

హరితహారం లక్ష్యం చేరాలి

- అక్టోబర్ 2లోగా జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించాలి
- కలెక్టర్ సత్యనారాయణ



ఉత్తమ ఉద్యోగికి ప్రశంస పత్రం అందిస్తున్న కలెక్టర్

కామారెడ్డి రూరల్ : హరితహారం ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత సమయంలోగా వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం జనహిత సమావేశ మందిరంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. జనహిత ఫిర్యాదుల కేంద్రం ద్వారా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తిచేసి, గాంధీ జయంతిలోగా జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్–4 ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న గంగయ్యను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాల, డీఆర్‌డీవో చంద్రమోహన్‌రెడ్డి, సీపీవో శ్రీనివాస్, ఉద్యానవనశాఖ ఏడీ శేఖర్, పరిశ్రమల శాఖ జీఎం వెంకటేశ్వర్లు, డీఎఫ్‌వో బాలమణి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలి

కామారెడ్డి రూరల్ : నిర్దేశించిన సమయంలోగా జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంనుంచి మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు మంజూరైన మరుగుదొడ్ల పనులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. హరితహారం మొక్కల జియో ట్యాగింగ్, ఫెన్సింగ్ పనులను ఎప్పటికప్పుడు చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ, డీఆర్‌డీవోతోపాటు ఆర్డీవో శ్రీను, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బడిలో భయంభయంగా..

సాక్షి, కామారెడ్డి:

విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెబుతుంది. కానీ సర్కారు బడులను చూస్తే వట్టి మాటలేనని తేటతెల్లమవుతుంది. జిల్లాలోని చాలా బడుల్లో శిథిలావస్థకు చేరిన గదుల్లో విద్యార్థులు భయంభయంగా చదువుకుంటున్నారు. భవనాలు శిథిలమయ్యాయని తెలిసినా, ఎప్పుడు కూలుతాయోనన్న ఆందోళన ఉన్నా.. వాటి స్థానంలో కొత్తవి నిర్మించే ప్రయత్నం చేయడం లేదు.

జిల్లాలో చాలా పాఠశాలల్లో గదుల కొరత ఉంది. కొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారమే జిల్లాలో 629 తరగతి గదులు శిథిలావస్థకు చేరాయి. అందులో 240 గదులు పూర్తిగా దెబ్బతిని ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితుల్లో ఉన్నాయి. శిథిలావస్థకు చేరిన బడులపై నివేదికలు పంపినా.. నూతన గదుల నిర్మాణానికి సర్కారు నిధులు మంజూరు చేయడం లేదు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో పైకప్పులు, గోడలు నాని ఎప్పుడు కూలుతాయో తెలియని ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి.

సదాశివనగర్ మండలంలోని భూంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల నూతనంగా తరగతి గదులు నిర్మించినప్పటికీ అవి సరిపోవడం లేదు. రెండు తరగతులు, కార్యాలయం, స్టాఫ్‌రూమ్‌లు శిథిల గదుల్లోనే కొనసాగుతున్నాయి. ఈ పాఠశాల భవనంపై పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో వర్షం కురిసినప్పుడు నీరు నిలిచి, గదులు ఊరుస్తున్నాయి. గదుల్లో పై కప్పు పెచ్చులూడింది. గోడలు సైతం బీటలు వారాయి. జిల్లాలో చాలా పాఠశాలల్లో ఇదే పరిస్థితి.



భవానీపేటతండా ప్రాథమిక పాఠశాల దుస్థితి..



వరండాలో పాఠం చెబుతున్న ఉపాధ్యాయుడు

అవసరం ఉన్నచోట గదులు నిర్మించరు..

పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరిన చోట కొత్త గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకున్న పాపాన పోవడం లేదు. భవనాలు బాగున్న చోట, విద్యార్థులు లేకున్నా అదనపు గదులు నిర్మిస్తున్నారు. ఏటా అదనపు గదుల నిర్మాణానికి కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రభుత్వం చెబుతున్నా, అవి అవసరమైన చోట నిర్మించడం లేదన్న ఆరోపణలున్నాయి. ప్రధానంగా కాలం చెల్లిన భవనాలకు సంబంధించిన రిపోర్టులు తెప్పించుకోవడమే తప్ప అక్కడ కొత్త భవనాలు నిర్మించాలన్న ఆలోచనలు చేయడం లేదు. దీంతో బడులకు ప్రమాదం పొంచి ఉందని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

ప్రమాదం జరగకముందే మేల్కోవాలి

శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు చాలా వరకు కూలే పరిస్థితిలో ఉన్నాయని నిర్ధారించినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో వాటిలోనే తరగతులు నడుపుతున్నారు. ఇది ప్రమాదమని తెలిసినా వాటిలోనే బడులు కొనసాగించడం విస్మయం కలిగిస్తోంది. ఎలాంటి ప్రమాదం జరగకముందే సర్కారు స్పందించాల్సిన అవసరం ఉంది.

నగర పంచాయతీనే!

బాన్సువాడ : నియోజకవర్గ కేంద్రమైన బాన్సువాడ దినదినాభివృద్ధి చెందుతోంది. బాన్సువాడ జనాభా 28,730. పట్టణ శివారులో తాడ్కోల్, సోమేశ్వర్ గ్రామాలు ఉన్నాయి. తాడ్కోల్ జనాభా 6,200 కాగా.. సోమేశ్వర్‌లో 2 వేలకు పైగా నివసిస్తున్నారు. ఈ రెండు గ్రామ పంచాయతీలను బాన్సువాడలో విలీనం చేస్తే పట్టణ జనాభా 37 వేలు దాటుతుంది. కానీ బాన్సువాడలో విలీనం కావడానికి ఆ రెండు గ్రామాల ప్రజలు సుముఖంగా లేవు. బాన్సువాడలో విలీనమైతే పన్నుల భారం పెరుగుతుందని ఆయా పంచాయతీల ప్రజలు భావిస్తున్నారు. బాన్సువాడ పట్టణంలో విలీనం కావడానికి రెండు గ్రామాలు విముఖత చూపడంతో, బాన్సువాడను మున్సిపాలిటీగా మార్చడంపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ ప్రతిపాదనలను పక్కనపెట్టి, నగర పంచాయతీగా మార్చాలని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల పంచాయతీ పాలకవర్గం బాన్సువాడను నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేయాలంటూ తీర్మానం చేసింది. తీర్మాన ప్రతులను కలెక్టర్‌కు పంపించారు.

2011 సెన్సస్ ప్రకారం ప్రకారం బాన్సువాడ జనాభా 28,730. ఇటీవలి కాలంలో పట్టణానికి వలసలు పెరిగాయి. దీంతో జనాభా పెరిగింది. ప్రస్తుతం పట్టణంలో 40 వేల మందికిపైనే నివసిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ అధికార లెక్కల ప్రకారం మున్సిపాలిటీ ఏర్పాటుకు సరిపోయేంత జనాభా లేకపోవడంతో నగర పంచాయతీగా అప్‌గ్రేడ్ చేయాలని పంచాయతీ తీర్మానించిందని సమాచారం.

నగర పంచాయతీగా మారితే..

బాన్సువాడను నగర పంచాయతీగా ఏర్పాటు చేస్తే పట్టణం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మున్సిపాలిటీ కంటే తక్కువ, గ్రామ పంచాయతీకంటే ఎక్కువ నిధులు వస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు, గ్రాంట్లు, రుణాలు వస్తాయి. నిబంధనల ప్రకారమే లేఅవుట్లు ఏర్పడతాయి. పంచాయతీ ఆదాయం పెరుగుతుంది. విశాలమైన రోడ్లు, డ్రయినేజీలు నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుంది. నగర పంచాయతీలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి జీత భత్యాలు సక్రమంగా అందుతాయి. నెలల తరబడి సిబ్బంది జీతాల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి ఉండదు. వార్డు సభ్యులు కౌన్సిలర్లుగా మారడం, సర్పంచ్ చైర్మన్‌గా మారతారు.

కాగా నగర పంచాయతీగా మారితే నిధులు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నా.. ప్రజలపై మాత్రం భారం పడనుంది. పన్నుల భారం ఎక్కువవుతుంది. ఈ ఉద్దేశంతోనే శివారులు గ్రామాలు బాన్సువాడలో విలీనం కావడానికి విముఖత చూపుతున్నాయి.

రెండు గ్రామాలు అంగీకరిస్తే..



బాన్సువాడ ప్రస్తుత జనాభా 28వేలు. మున్సిపాలిటీ కోసం రెండు గ్రామాలను విలీనం చేస్తే జనాభా 37 వేలకు చేరుతుంది. పట్టణ శివారులో ఉన్న తాడ్కోలు, సోమేశ్వర్ గ్రామాలు బాన్సువాడలో విలీనం కావడానికి అంగీకరిస్తే మున్సిపాలిటీ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది. కానీ విలీనానికి ఆ గ్రామాలు సుముఖంగా లేకపోవడంతో నగర పంచాయతీగా తీర్మానించారు.

– రాములు, డీపీవో, కామారెడ్డి

మున్సిపాలిటీగా మార్చాలి



బాన్సువాడను మున్సిపాలిటీగా మార్చితే పట్టణం ఎంతో అభివృద్ధి చెందుతుంది. పుర ప్రజలు పన్నులు కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. శివారులోని రెండు గ్రామాలను బాన్సువాడలో విలీనం చేస్తే మున్సిపాలిటీ అవుతుంది. నగర పంచాయతీ కూడా మంచిదే. పంచాయతీ స్థాయి పెరగడం వల్ల ప్రభుత్వంనుంచి ఎక్కువ నిధులు రావడానికి అవకాశం ఉంటుంది.

– నాగులగామ వెంకన్న, పారిశ్రామికవేత్త, బాన్సువాడ

అభివృద్ధికి ఆస్కారం



నగర పంచాయతీతో బాన్సువాడ అభివృద్ధి చెందుతుంది. మున్సిపాలిటీగా మార్చేందుకు అన్ని అవకాశాలున్నా, రెండు గ్రామాలు విలీనం కానందువల్లే వెనక్కి తగ్గాల్సి వచ్చింది. నగర పంచాయతీ కోసం పంచాయతీ తీర్మానించింది. మంత్రి పోచారం పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. త్వరలోనే నగర పంచాయతీగా బాన్సువాడ ఆవిర్భవించడం ఖాయం.

– మహ్మద్ ఎజాస్, టీఆర్ఎస్ నేత, బాన్సువాడ

నిబంధనల ప్రకారమే సేవలు అందించాలి

నిజామాబాద్‌అర్బన్ : వైద్యులు వైద్యపరీక్షల సమయంలో నిబంధనలు పాటించాలని కామారెడ్డి జిల్లా వైద్యాధికారి మధుశ్రీ అన్నారు. సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రేడియాలజిస్టులు, స్కానింగ్ సెంటర్ల వర్క్‌షాపు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్ధారణ పరీక్షలు స్పష్టంగా ఉండాలన్నారు. జిల్లా వైద్యాధికారిచేత అనుమతి పొందాలన్నారు. సమావేశంలో పలువురు స్కానింగ్ సెంటర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో హరితహారం

భిక్కనూరు : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో సోమవారం ఎంపీపీ సుదర్శన్, ఎంపీడీవో గోపాల్‌రావుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. హరితహారంలో నాటిన ప్రతి మొక్క పెరిగేలా చర్యలు తీసుకోవాలని వారు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ అనంత్‌రావు, సర్పంచ్ శ్రీశైలం, వైస్ ఎంపిపి రాజయ్య, నాయకులు మురళి, రాజయ్య, సిద్ధాగౌడ్ ఉన్నారు.

ప్రాణం తీసిన కట్న పిశాచి!

- దుబ్బాకలో వివాహిత అనుమానాస్పద మృతి
- మృతదేహంపై గాయాలు
- కొట్టి చంపారన్న పుట్టింటి వారు
- భర్త ఇంటి ఎదుట ఆందోళన



ప్రవీణ్ ఇంటి ఎదుట గుమిగూడిన జనం, (ఇన్‌సెట్‌లో) సింధు మృతదేహం



ప్రవీణ్, సింధుల పెళ్లి నాటి ఫొటో

ధర్పల్లి(నిజామాబాద్‌రూరల్): అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందింది. అయితే, మృతదేహంపై గాయాలు ఉండడంతో కట్నం కోసం భర్తే ఆమెను హత్య చేశాడని బంధువులు ఆందోళనకు దిగడంతో ధర్పల్లి మండలంలోని దుబ్బాకలో సోమవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. డిచ్‌పల్లి సీఐ తిరుపతి, ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. దుబ్బాకకు చెందిన తాళ్లకిడి ప్రవీణ్‌కు, మోర్తాడ్ మండలం రామన్నపేట్‌కు చెందిన సింధు (23)తో మూడేళ్ల వివాహం జరిగింది. వీరికి సంతానం లేదు. అయితే, వరకట్నం తీసుకురావాలని భర్త కొన్ని రోజులుగా సింధును వేధిస్తున్నాడు. అంతేకాకుండా, స్థానికంగా ఉండే ఓ మహిళతో రెండేళ్లుగా అక్రమ సంబంధం కొనసాగిస్తూ వస్తున్నాడు. వేధింపులు ఎక్కువ కావడంతో ఒకటి, రెండుసార్లు పెద్దలతో పంచాయితీ కూడా పెట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో సోమవారం తెల్లవారుజామున సింధు ఇంట్లో దూలానికి వేలాడుతూ కనిపించింది. ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందడంతో పుట్టింటి వారు, బంధువులు పెద్ద సంఖ్యలో దుబ్బాకకు తరలివచ్చారు.

వరకట్న వేధింపులతోనే సింధును ఉరి వేసి చంపేశాడని ఆమె తల్లి జమున, కుటుంబ సభ్యులు ప్రవీణ్ ఇంటి వద్ద ఆందోళనకు దిగారు. దీంతో తీవ్ర

తీవ్ర ఉద్రిక్తత

ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. డిచ్‌పల్లి సీఐ తిరుపతి, ధర్పల్లి ఎస్సై సురేశ్, తహసీల్దార్ రమేశ్ వివరాలు సేకరించారు.

రెండ్రోజుల్లో గల్ఫ్‌కు వెళ్లాల్సి ఉండగా..

ప్రవీణ్ రెండ్రోజుల్లో గల్ఫ్‌కు వెళ్లాల్సి ఉంది. పది రోజుల క్రితం వీసా రాగా, బుధవారం దుబాయికి వెళ్లేందుకు సన్నద్ధమయ్యాడు. అయితే, ప్రవీణ్ గల్ఫ్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యే క్రమంలో దంపతుల మధ్య గొడవ జరిగిందని, భర్తను విదేశాలకు వెళ్లవద్దని పట్టు పట్టిందని, ఆ నేపథ్యంలోనే సింధు ఆత్మహత్య చేసుకుందని అత్తింటి వారు పేర్కొన్నారు. సింధు కాళ్లు, చేతులపై గాయాలు ఉండడంతో హత్య చేశారని ఆమె పుట్టింటి వారు ఆరోపించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు ఇరువర్గాలను శాంతింపజేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

Deaths

అదృశ్యమైన వ్యక్తి మృతదేహమై తేలాడు



రాజు(ఫైల్)

లింగంపేట(ఎల్లారెడ్డి): అదృశ్యమైన వ్యక్తి చెరువులో మృతదేహమై తేలిన ఘటన మండలంలోని అయిలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సంపత్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన వన్నెపల్లి రాజు(40)కు భార్య సరస్వతి, కొడుకు, కూతురు ఉన్నారు శనివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భార్య పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే, సోమవారం ఉదయం గ్రామ సమీపంలోని ఊర చెరువులో రాజు మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. చెరువులో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి పడి ఉంటాడని భావిస్తున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్తికి తరలించారు.

జల్సాల కోసం చోరీ బాట

- బాలుడితో కలిసి సెల్‌ఫోన్ల చోరీ
- కటకటాల్లోకి పంపిన పోలీసులు



ఇస్మాయిల్ (కూర్చున్న వ్యక్తి)ను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు

Arrest

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): జల్సాలకు అలవాటు పడిన ఓ యువకుడు దారి తప్పాడు. బాలుడితో కలిసి సెల్‌ఫోన్ చోరీలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కాడు. రూరల్ సీఐ బుచ్చయ్య కథనం ప్రకారం.. నగరంలోని హస్మీ కాలనీ పీలా స్కూల్ ప్రాంతానికి చెందిన ఎండీ ఇలియాస్ టైర్ పంక్చర్లు చేస్తుంటాడు. మాలపల్లికి చెందిన ఓ బాలుడు ఇతడికి స్నేహితుడు. బాలుడి వద్ద పల్సర్ (బైక్) ఉండడంతో చోరీలు చేయాలని ఇలియాస్ పథకం వేశాడు. బాలుడు బైక్ నడుపుతుంటే, వెనుక కూర్చుండే ఇలియాస్.. నడుచుకుంటూ వెళ్లే వారి సెల్‌ఫోన్లు లాక్కొని పరారయ్యే వాళ్లు. ఈ నెల 21న సీతారాంనగర్ కాలనీకి చెందిన సందీప్ రాత్రి 9.15 గంటల సమయంలో సైకిల్‌పై ఫోన్ మాట్లాడుతూ ఇంటికి వెళ్తుండగా, అతడ్ని గమనించారు. వెనుక నుంచి బైక్‌పై వచ్చి, అతడి చేతిలోని ఖరీదైన సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. దీంతో బాధితుడు ఐదో టౌన్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఎస్సై ఐడీ పార్టీ ఏఎస్సై నర్సయ్య, కానిస్టేబుల్స్ వేణుగోపాల్, సందీప్ రంగంలోకి దిగారు. సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు ఇలియాస్‌పై వారు నిఘా పెట్టారు. నిందితుల కోసం సోమవారం వర్ని చౌరస్తాలో గాలిస్తుండగా అటు వైపు వచ్చి, పోలీసులకు దొరికిపోయారు. ఇలియాస్‌తో పాటు బాలుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా, నేరం అంగీకరించారు. మిర్చి కాంపౌండ్, అజాంరోడ్డు మసీద్ వద్ద రెండు వీవో ఫోన్‌లను, హైమదీ బజార్ వద్ద శాంసంగ్ ఫోన్‌ను దొంగలించినట్లు అంగీకరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టు రిమాండ్ విధించింది. దొంగలను పట్టుకోవటంలో ప్రతిభ చూపిన సిబ్బందికి రివార్డుల కొరకు సీపీకి విన్నవిస్తామని సీఐ తెలిపారు.

'డయల్ యువర్ సీపీ'కి తగ్గిన ఫిర్యాదులు

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): ప్రతి సోమవారం నిర్వహించే 'డయల్ యువర్ సీపీ' కార్యక్రమానికి ఈ వారం స్పందన తగ్గింది. ప్రతీ వారం కనీసం 15 ఫిర్యాదుల వరకు వస్తుండగా, ఈ వారం ఆరు ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. బాధితుల నుంచి వినతులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ కార్తికేయ వాటిని తక్షణమే పరిష్కరించాలని కింది స్థాయి పోలీస్ అధికారులను ఆదేశించారు.

దాడి చేసిన వారిపై చర్యలు

ఆర్జేడీ సుహాసిని

నందిపేట్ (ఆర్మూర్): మండలంలోని అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌పై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డు రీజినల్ జాయింట్ డైరెక్టర్ సుహాసిని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాల సందర్భంగా అయిలాపూర్ కళాశాలలో ప్రిన్సిపల్‌పై దాడి చేశారన్న ఫిర్యాదు మేరకు ఆమె, జిల్లా ఇంటర్మీయెట్ అధికారి ఒడ్డెన్నతో కలసి సోమవారం విచారణ జరిపారు. సర్పంచ్ మీసాల సుదర్శన్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆర్జేడీ తెలిపారు.

సైలానీబాబా కాలనీలో చోరీ

14 తులాల బంగారం పదిలం

Theft

కామారెడ్డి క్రైం: తాళం వేసి ఊరెళ్లిన కుటుంబం కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకోవడంతో 14 తులాల బంగారం పదిలంగా దక్కింది. కామారెడ్డి పట్టణంలోని సైలానీబాబా కాలనీలో ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీధర్‌కుమార్ కథనం ప్రకారం.. సైలాన్‌బాబా కాలనీకి చెందిన వాహిద్ అలీ నెల క్రితం దుబాయి నుంచి వచ్చాడు. కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం హైదరాబాద్ వెళ్లి, రాత్రి ఆలస్యంగా ఇంటికి తిరిగి వచ్చాడు. వారు వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోనికి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగులగొట్టి, ఇల్లంతా చిందరవందరగా చేసి ఉంది. సమాచారమందుకున్న పోలీసులు సోమవారం ఉదయాన్నే డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం బృందంతో అక్కడకు చేరుకొని ఆధారాలు సేకరించారు. వాహిద్ అలీ ఊరెళ్లే ముందు 14 తులాల బంగారాన్ని బీరువాలో కాకుండా వేరేచోట దాచడంతో దొంగలకు చిక్కలేదు. ఇతర విలువైన వస్తువులను చోరులు ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

చిన్నారిపై కుక్క దాడి



చిన్నారికి ప్రథమ చికిత్స చేస్తున్న అంబులెన్స్ సిబ్బంది

వర్ని (బాన్సువాడ): ఐదేళ్ల చిన్నారిపై వీధి కుక్క దాడి చేయడంతో తీవ్ర గాయపడింది. ఈ ఘటన మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీసాగర్ తండాలో సోమవారం చోటు చేసుకుంది. తండాకు చెందిన చిన్నారి కేతావత్ అర్పిత (5)పై కుక్క దాడి చేయడంతో ముఖంతో పాటు పలు చోట్ల తీవ్ర గాయలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు 108 వాహనంలో అంబులెన్స్‌కు సమాచారమందించారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ కె.రవి, డి.సాయిలు ప్రథమ చికిత్స నిర్వహించి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

నకిలీ నోట్ల కేసులో ఐదుగురికి జైలు

Court Verdict

నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): నకిలీ నోట్లు చెలామణి చేస్తూ దొరికిపోయిన ఐదుగురికి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఈ మేరకు మూడో అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి నూరుల్లా ఘోరీ సోమవారం తీర్పు చెప్పారు. వివరాలు.. కంఠేశ్వర్ హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన గంధం భూమేశ్వర్, ఎల్లమ్మగుట్టకు చెందిన ఎన్.రాజేశ్వర్ కలిసి 2009 జనవరి 22న ఐఎన్‌జీ వైశ్యా బ్యాంకులో నకిలీ నోట్లు చెలామణి చేసేందుకు వచ్చారు. తమకు పరిచయం ఉన్న నర్సయ్య ఖాతాలో రూ.20వేలు జమ చేయాలని కోరుతూ కొన్ని నకిలీ నోట్లతో కూడిన నోట్ల కట్టలో పెట్టి క్యాషియర్‌కు ఇచ్చారు. క్యాషియర్ నకిలీ నోట్లను గుర్తు పట్టి, వన్ టౌన్ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని, దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల చెలామణీ వ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన తోడుకునూరి కిషన్, బండారి సత్యం, అవునూరి కిరణ్‌కుమార్‌లకు సంబంధం ఉన్నట్లు తేలటంతో పోలీసులు వారిని సైతం అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తం రూ.1.30 లక్షల నకిలీ నోట్లను స్వాధీనం చేసుకొని, కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసును సోమవారం విచారించిన న్యాయమూర్తి.. ఒక్కొక్కరికి ఐదేళ్ల జైల్ శిక్షతో పాటు, రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారు. జరిమానాలు చెల్లించని పక్షంలో మరో మూడు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాలని తీర్పు చెప్పారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రేకులపల్లి రత్నాకర్‌రెడ్డి వాదించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

Accidents



గాయపడిన సాయిలు

రెంజల్(బోధన్): గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మండలం కూనేపల్లి పంచాయతీ పరిధిలోని కిసాన్‌తండా వద్ద సోమవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. కూనేపల్లి గ్రామానికి చెందిన రోడ్డ సాయిలు (40) తన బైక్‌పై సోమవారం నవీపేట్ మండల కేంద్రానికి వెళ్లాడు. రాత్రి వేళ తిరిగి వస్తుండగా, కిసాన్ తండా వద్దకు ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. సాయిలు కుడి కాలు మోకాలు చిప్ప నుజ్జునుజ్జయింది. క్షతగాత్రుడ్ని స్థానికులు 108 వాహనంలో నిజామాబాద్ కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

మరో ఘటనలో..

వర్ని (బాన్సువాడ): బైక్ పైనుంచి జారిపడడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పాత వర్ని రోడ్డుపై అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ తనపై బైక్ వెళుతున్నాడు. ఈ క్రమంలో వాహనం అదుపు తప్పి పడిపోవడంతో తీవ్ర గాయలయ్యాయి. క్షతగాత్రుడ్ని 108 వాహనంలో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం / నిజామాబాద్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

32.8/24.8 / 28.9/24.0

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు




మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

రైలు రాకపోకల వివరాలు



నిజామాబాద్ - కరీంనగర్ వేళలు

స్టేషన్		చేరు సమయం(గం)	స్టేషన్		చేరు సమయం(గం)
నిజామాబాద్ - కరీంనగర్			కరీంనగర్ - నిజామాబాద్		
మంగళ, గురు, శుక్ర, ఆది, సోమ			సోమ, బుధ, గురు, శని, ఆది		
నిజామాబాద్	ఉదయం	04.45	కరీంనగర్	మధ్యాహ్నం	14.35
మామిడిపల్లి		05.01	కొత్తపల్లి		14.50
ఆర్మూర్		05.15	గంగాధర		15.19
అంక్సాపూర్		05.23	పూడూరు		15.40
మోర్తాడ్		05.35	మల్యాల		16.00
మెట్‌పల్లి		06.03	లింగంపేట్ జగిత్యాల్		16.30
కోరుట్ల		06.16	మేడిపల్లి	సాయంత్రం	16.49
మేడిపల్లి		06.30	కోరుట్ల		17.10
లింగంపేట్ జగిత్యాల్		06.46	మెట్‌పల్లి		17.27
మల్యాల		06.57	మోర్తాడ్		18.10
పూడూరు		07.10	అంక్సాపూర్		18.25
గంగాధర		07.20	ఆర్మూర్		18.40
కొత్తపల్లి		07.30	మామిడిపల్లి		18.50
కరీంనగర్		07.50	నిజామాబాద్	రాత్రి	19.30

వైద్యశాలలు

ఫోన్ నంబర్లు

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి	231111
శశాంక్ ఆస్పత్రి	250513
ప్రగతి ఆస్పత్రి	221398
వాసవి ఆయుర్వేదిక్	9000686300
అమృతలక్ష్మి	9849453055
వైష్ణవి ఆస్పత్రి	9014509954
పీజీ కృష్ణమూర్తి భారతి క్లినిక్	221934
పాజిటివ్ హోమియోపతి	657721
ఆశీర్వాద్, సరస్వతీ నగర్	220322
హైటెక్ హోమియోకేర్	235419
మ్యాక్స్‌క్యూర్ నిహారిక ఆస్పత్రి	8008158181
పట్టణ ఆరోగ్య కేంద్రం, ఇంద్రాపూర్	9346645161
పట్టణ ఆరోగ్య కేంద్రం, దుబ్బ	9396445789
పట్టణ ఆరోగ్య కేంద్రం, వినాయక్‌నగర్	9396424462
పట్టణ ఆరోగ్య కేంద్రం, మాలపల్లి	9848282993

మెడికల్ షాపులు

అరుణ్ ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462-255255
అపోలో ఫార్మసీ, ఖలీల్‌వాడి	08462-221011
హెటిరో ఫార్మసీ, నిజామాబాద్	9247009705
హెటిరో ఫార్మసీ, కామారెడ్డి	08462-223333
లక్ష్మి మెడికల్, బడాబజార్ నిజామాబాద్	08462-232827
అపోలో ఫార్మసీ, బడాబజార్, నిజామాబాద్	251178
మెట్రో, ఖలీల్‌వాడి, నిజామాబాద్	9297009705
అపోలో మెడికల్, ఖలీల్‌వాడి నిజామాబాద్	9177333848
మెడ్‌ప్లస్	236913
మమత మెడికల్స్, ఆర్మూర్	223595
శ్రీదేవి మెడికల్, ఆర్మూర్	225369

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	34	750
నందీశ్వర సాధారణ	39	350
రాజేశ్వరపురం ఏసీ	03	750
రాజేశ్వరపురం సాధారణ	05	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం స్పెషల్	34	500
పార్వతీపురం సాధారణ	42	200
శివపురం	45	150
శంకరపురం	59	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ

'మార్పు' హెల్ప్‌లైన్ నంబర్లు

మార్పు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఐదు హైరిస్క్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ గర్భిణుల కోసం 24 గంటలు సేవలు అందుబాటులో ఉంటాయి.

ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి	8187028111
బోధన్ ఏరియా ఆస్పత్రి	8187028222
ఆర్మూర్ ఆస్పత్రి	8187028333
కామారెడ్డి ఆస్పత్రి	8187028444
బాన్సువాడ ఆస్పత్రి	8187028555

రక్తనిధి (బ్లడ్ బ్యాంకులు)

జిల్లా ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్, నిజామాబాద్	08462-251251
రెడ్‌క్రాస్ సొసైటీ, నిజామాబాద్	08462-222002
ఎస్‌బీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్, ఖలీల్‌వాడి	9490170727
రెడ్‌క్రాస్ సొసైటీ, కామారెడ్డి	08468-221096

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు


సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు



తండాకు వెళ్లేదెలా..?



కామారెడ్డి క్రైం: రోడ్డు సౌకర్యం సక్రమంగా లేక రాజంపేట మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని కోత్మిర్‌గడ్డ తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షాలకే రోడ్డంతా బురదమయంగా మారి కనీసం నడుచుకుంటే వెళ్ల పరిస్థితి లేదు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

భక్తితో కొలిచి..

కామారెడ్డి పట్టణంలోనే కాకుండా అన్ని మండలాల్లో విఘ్నేషుడు పూజలందుకుంటున్నాడు. వివిధ ఆకృతుల్లో వేసిన మండపాల్లో ప్రత్యేకపూజలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో భక్తులు గణనాథులను చూసేందుకు వస్తున్నారు.



పట్టణంలోని వివేకానంద కాలనీలో హిందూ యువసేన మండపంలో ప్రత్యేకపూజలు



భిక్కనూరులో ఆదర్శ యువజన సంఘం అన్నదానం



మాచారెడ్డిలో గణేశుడికి ప్రత్యేకపూజలు



సాత్ క్యాంపస్‌లో వినాయకుడి వద్ద హోమం



దోమకొండలో ఆకట్టుకుంటున్న కపిల్ మండపం



దేవునిపల్లిలో శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణపయ్య

న్యూస్ బాక్స్

అంగన్‌వాడీలకు రేషన్ షాపుల ద్వారా సరుకులు వద్దు

కామారెడ్డి అర్బన్: అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేసే సరుకులను రేషన్ షాపుల ద్వారా తెచ్చుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించాలని తెలంగాణ రాష్ట్ర అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సంఘం గౌరవ అధ్యక్షురాలు భారతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు సోమవారం ఒక ప్రకటన చేస్తూ అంగన్ వాడీలకు రేషన్‌షాపుల ద్వారా సరుకులను అందజేసే నిర్ణయంతో అవినీతి పెరుగుతుందని సెంటర్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

హమాలీ సంఘం కార్యవర్గం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి జిల్లా తెలంగాణ అసంఘటిత కార్మికుల సంఘాల సమాఖ్య హమాలీ సంఘం హమాలీ సంఘం గౌరవ అధ్యక్షుడిగా ఉప్పల హన్మంత్‌చారీ, అధ్యక్షుడిగా కొర్రె స్వామి, ఉపాధ్యక్షులుగా ఎంకంపల్లి మహేశ్, ప్రధాన కార్యదర్శిగా మెరికల శివకుమార్, కార్యదర్శులుగా ఎండీ బాబుమియా, కర్ర రాజమల్లు, కోశాధికారిగా సీహెచ్. స్వామి, ప్రచార కార్యదర్శులుగా గొల్ల కుమార్, పెద్దొల్ల బాలమల్లయ్య, గౌరవ సలహాదారుగా ఎం.రాజిరెడ్డి, న్యాయసలహాదారుగా వీఎల్ నర్సింహారెడ్డిని ఎన్నుకున్నారు.

మండల పరిషత్ భవనం పరిశీలన

కామారెడ్డి రూరల్: కామారెడ్డి పట్టణంలో అన్ని హంగుళాలతో నిర్మించిన మండల పరిషత్ భవన నిర్మాణాన్ని ఈ నెల 29న గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి క్రిష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి కామారెడ్డి మండల పరిషత్ నూతన భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ నెల 29న మండల పరిషత్ భవన ప్రారంభోత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు రానున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పీఆర్ ఏఈ లక్ష్మిప్రసాద్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిప్పిరి ఆంజనేయులు, లద్దూరి లక్ష్మిపతియాదవ్, మిన్కూరి రాంరెడ్డి, బల్వంత్‌రావు, తహసీల్దార్ రవీందర్ తదితరులున్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ

కామారెడ్డి క్రైం: లయన్స్‌క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన బాస లక్ష్మిబాయి అనే మృతిరాలి నేత్రాలను సోమవారం సేకరించారు. కామారెడ్డి లయన్స్‌క్లబ్ సీనియర్ సభ్యుడు బాస రఘుకుమార్ తల్లీగారైన లక్ష్మిబాయి సోమవారం మృతి చెందారు. మృతురాలి కుటుంబ సభ్యుల అనుమతితో ఆమె రెండు నేత్రాలను సేకరించినట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, నిమ్మ దామోదర్‌రెడ్డిలు తెలిపారు. లక్ష్మిబాయి మృతిపట్ల లయన్స్ మాజీ గవర్నర్ విటి రాజ్‌కుమార్, క్లబ్ ప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

మంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



భిక్కనూరు గ్రామపంచాయతీ వద్ద మాట్లాడుతున్న విప్

భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంలో మంత్రి జూపల్లి క్రిష్ణారావు మంగళవారం పర్యటించనున్న దృష్ట్యా ఏర్పాట్లను ప్రభుత్వవిప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంపగోవర్ధన్ సోమవారం పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నందున ఆ భవన నిర్మాణాన్ని, వసతులను ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ పరిశీలించారు. జెడ్పీటీసీ నందరమేశ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృత్‌రెడ్డి, ఎంపీపీ సుదర్శన్, నర్సింలు, స్వామి ఉన్నారు.

అనాథ ఆశ్రమానికి బియ్యం అందజేత



అనాథాశ్రమానికి బియ్యం అందజేస్తున్న రాజేశ్

దోమకొండ: బీబీపేట మండలంలోని యడారం గ్రామంలో ఉన్న ఎయిమ్స్ ఫర్ సేవా అనాథ ఆశ్రమానికి సోమవారం దోమకొండకు చెందిన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చింతల రాజేష్ 50 కిలోల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వెంకట్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఎక్స్‌ప్రెస్ రైళ్లను భిక్కనూరులో ఆపాలి



కామారెడ్డి క్రైం: కామారెడ్డి వైపు నుంచి హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు భిక్కనూరు రైల్వేస్టేషన్‌లో ఆపడం లేదు. నిత్యం ఉదయాన్నే భిక్కనూరు ప్రాంతం నుంచి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేందుకు వందల సంఖ్యలో జనం వెళ్తుంటారు. అంతేకాకుండా భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయానికి హైదరాబాద్ వైపు నుంచి ఎంతో మంది భిక్కనూరుకు వస్తుంటారు. భిక్కనూరు స్టేజీ వద్ద ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగక ఎంతో మంది వందల రూపాయలు ఖర్చు పెట్టుకుని నిత్యం బస్సుల్లో, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయాల్సి వస్తుంది.

– రాజగోపాల్, భిక్కనూరు

అవినీతి ఆరోపణలపై ఆర్డీవో విచారణ



విచారణ జరుపుతున్న ఆర్డీవో, రెవెన్యూ సిబ్బంది

ఎల్లారెడ్డి: మండలంలోని వెల్లుట్ల వీఆర్వో బాలరాజ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి సోమవారం విచారణ చేపట్టారు. వీఆర్‌ఓ బాలరాజు గ్రామంలో పలువురి వద్ద నుంచి రూ.వేలు తీసుకుని ఫోర్జరీ సంతకాలతో నకిలీ పాస్‌బుక్‌లు, పట్టాలు తయారుచేసి మోసం చేస్తున్నాడంటూ గ్రామానికి చెందిన పలువురు ఇన్‌చార్జి తహసీల్దార్ వరలక్ష్మికి ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ విషయమై 'ఫోర్జరీ సంతకాలతో పట్టాలు' అని 'సాక్షి'లో కథనం రావడంతో స్పందించిన కలెక్టర్ సత్యనారాయణ విచారణ చేపట్టాలని ఆర్డీఓ దేవేందర్‌రెడ్డిని ఆదేశించారు. విచారణలో ఆర్డీఓ కార్యాలయ ఎఓ సయీద్ అహ్మద్ మస్రూర్, ఇనచార్జి తహసీల్దార్ వరలక్ష్మి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పూర్వ వైభవం రావాలి

- జీఎంజేసీ కళాశాల దుస్థితి చూసి చలించిన వరంగల్ ఆర్‌జేడీ సుహాసిని
- భవనం మార్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ

బోధన్: జీఎంజేసీ కళాశాలకు పూర్వవైభవం వచ్చేలా విద్యార్థులు ఫలితాలు సాధించాలని ఇంటర్మీడియట్ వరంగల్ ఆర్‌జేడీ సుహాసిని సూచించారు. నాణ్యత ప్రమాణాలతో విద్యనందించి ఎంతోమంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసిన ప్రభుత్వ మధుమలాంఛ జూనియర్ కళాశాల దుస్థితిని చూసి ఆమె చలించిపోయారు. సోమవారం పట్టణకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా మున్సిపల్ కమర్షియల్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు ఉన్న జీఎంజేసీ కళాశాలను ఆర్‌జేడీ సందర్శించి కళాశాల తరగతి గదులను పరిశీలించారు.



ప్రిన్సిపల్ లతతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ సుహాసిని

ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థినని, ఈ దుస్థితిలో కళాశాల ఉందని ఊహించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా ఇంత తక్కువ సంఖ్యలో ఉన్న జూనియర్ కళాశాలలు లేవని తెలిపారు. నాణ్యమైన విద్య, మంచి ఫలితాలకు చిరునామాగా ఈ కళాశాల ఉండేదని, అతి త్వరలోనే ఉన్నతమైన సౌకర్యాలతో ఉన్న ఇతర భవనంలోకి మార్చేందుకు శాఖా పరమైన చర్యలు తీసుకుంటానని సుహాసిని పేర్కొన్నారు. ఆర్‌జేడీ వెంట డీవీఈవో ఒడ్డెన్న, కళాశాల ప్రిన్సిపల్ కె.లత ఉన్నారు.

కొత్త భవనం నిర్మించాలని వినతి..

జీఎంజేసీ కళాశాలకు కొత్త భవనం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని ఆర్‌జేడీకి పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు గౌతం కుమార్, సుమన్, ఆకాష్‌లు వినతి పత్రం అందించారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో తరగతి గదుల పైకప్పులు పెచ్చులూడి పడుతున్నాయని, ప్రమాదకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. శక్కర్‌నగర్‌లోనే కళాశాల నూతన భవనం నిర్మించినట్లయితే విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని కోరారు.

వృద్ధుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ లీగల్(నిజామాబాద్ అర్బన్): జిల్లాలోని వివిధ వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్ధుల సంరక్షణకు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సూర్య చంద్రకళ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో ఆర్‌డీవో వినోద్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆదరాభిమానాలకు దూరంగా ఉన్న వృద్ధులను సంరక్షించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వృద్ధులకు ప్రవేశపెట్టే పలు సంక్షేమ కార్యక్రమాలను వారికి వర్తింపజేసే విధంగా చూడాలన్నారు. వారి యోగక్షేమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ నెలవారి సమీక్షలు నిర్వహించాలని ఆమె ఆర్‌డీవోకు సూచించారు.

'స్టడీ టూర్‌కు మార్కెట్ కమిటీ సెక్రెటరీ'

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): కర్నాటకలో మార్కెటింగ్ బోర్డు పనితీరు, చట్టాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు, లైసెన్సింగ్ విధానం, మార్కెట్ ఫీజు పెంపు, తదితర అంశాలపై అధ్యయనం కోసం రెండ్రోజుల స్టడీ టూర్‌కు నిజామాబాద్ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ స్వరూపారాణి సోమవారం వెళ్లారు. 29, 30 తేదీల్లో కర్నాటకలోని బెంగళూరుతోపాటు మరికొన్ని ముఖ్యమైన మార్కెట్ కమిటీల్లో ఏడుగురితో కూడిన బృందం పర్యటించనుంది. రాష్ట్ర మార్కెటింగ్ చట్టాల్లో సవరణలు చేయనున్న నేపథ్యంలో కర్నాటక మార్కెటింగ్ చట్టాలపై అధ్యయనం, పనితీరు, తదితర అంశాలను పరిశీలించేందుకు బృంద సభ్యులు వెళ్లారు. బృందంలో మార్కెటింగ్‌శాఖా మంత్రి హరీశ్‌రావు ఓఎస్‌డీ జనార్ధన్‌రావు, పర్సనల్ సెక్రటరీ అశోక్‌రెడ్డి, మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, వరంగల్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ వి.శ్రీనివాస్, హైదరాబాద్, నిజామాబాద్, బోయిన్‌పల్లి సెక్రెటరీలు వెంకటేశం, స్వరూపారాణి, పద్మ హర్ష ఉన్నారు.

బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి

నిజామాబాద్ సిటీ(నిజామాబాద్ అర్బన్): బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలు జరుగుతున్నాయని, బదిలీలు పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ ఎన్ఎఫ్‌టీఈ ఆధ్వర్యంలో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సోమవారం గాంధీచౌక్ సంచార్‌భవన్ ఎదుట ఉద్యోగులు భోజన విరమణ సమయంలో ధర్నా నిర్వహించారు. ఉద్యోగుల డిమాండ్లను ఆగస్టు 19లోపు పరిష్కరించాలని కోరుతూ ఆగస్టు 4న సమ్మె నోటీసులిచ్చామని, గడువు దాటిన తమ డిమాండ్లు పరిష్కరించలేదని, అందుకే సోమవారం ధర్నా చేసినట్లు ఉద్యోగులు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో మస్తాన్‌వలీ, శ్రీనివాస్ రెడ్డి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న బీఎస్ఎన్ఎల్ ఎన్ఎఫ్‌టీఈ నాయకులు

బుర్రకథ బృందానికి విదేశీ ఆహ్వానం

ఆర్మూర్: పట్టణానికి చెందిన జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌకె లింగం అండ్ సన్స్ బుర్రకథ బృందానికి మలేషియాలో ప్రదర్శన ఇవ్వాలంటూ ఆహ్వానం అందినట్లు సోమవారం వారు తెలిపారు. కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా, స్వస్థ ఎన్విరాన్‌మెంట్ అండ్ హుమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30వ తేదీన బుర్రకథ ప్రదర్శన నివ్వడానికి వీరికి ఆహ్వానం అందిందన్నారు. కల్చరల్ బుక్ ఆఫ్ రిగార్స్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ఏలూరి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఈఎస్ రావు, డైరెక్టర్ ఆఫ్ ఈస్ట్ ఆసియా డాక్టర్ విన్సెంట్ టెక్ ఛాంగ్, సీఈవో డాక్టర్ సునీత నుంచి తమకు ఆహ్వానం లభించిందన్నారు. వారి ఆహ్వానం మేరకు చౌకె లింగం, రాజకీయ వంత చౌకె ప్రసాద్, హాస్య వంత చౌకె వివేక్‌లు మలేషియా బయల్దేరనున్నారు.

మృతి చెందిన గొర్రెలతో రాస్తారోకో

మద్నూర్(జుక్కల్): ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలు అనారోగ్యంగా ఉన్నాయని మద్నూర్ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై సోమవారం లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. అనారోగ్యంతో మృతి చెందిన గొర్రెలను తీసుకుని రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వం ఇటీవల గొల్ల కుర్మలకు పంపిణీ చేసిన గొర్రెలు అనారోగ్యంగా ఉన్నాయని, దానికి తోడు గొర్రెలకు సరైన వైద్యం చేయిద్దామంటే పశువైద్యులు కూడా అందుబాటులో ఉండకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆరోపించారు. ఆందోళన విషయం తెలుసుకున్న ఎస్సై కాశీనాథ్ ఘటనా స్థలానికి చేరుకుని వారిని సముదాయించారు. సమస్యలుంటే ఆయా శాఖలకు చెందిన అధికారుల వద్దకు చెప్పాలని పేర్కొన్నారు. రోడ్లపై రాస్తారోకోలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రాములు, కృష్ణ పటేల్, హన్మాండ్లు తదితరులున్నారు.



రాస్తారోకో చేస్తున్న లబ్ధిదారులు

సమాచారం

29న హాకీ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్

కామారెడ్డి రూరల్(కామారెడ్డి): అండర్ 14, అండర్ 17 బాలబాలికలను స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో 29వ తేదీన జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి హాకీ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు డీఈవో మధన్‌మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధ్యాన్‌చంద్ పుట్టిన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసక్తి గల పాఠశాల విద్యార్థులు బోనోఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరు కావాలని, హాకీ క్రీడాకారులు(విద్యార్థులు) ఎ. ఆంజనేయులు(పీఈటీ)కి రిపోర్టు చేయాలని తెలిపారు.

30న ఆర్చరీ..

కామారెడ్డి రూరల్(కామారెడ్డి): జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉభయ జిల్లాల కంబైన్డ్ ఆర్చరీ(విలువిద్య) అండర్ 14, అండర్ 19 బాలబాలికల టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను 30వ తేదీన దోమకొండలోని గడీకోట వద్ద నిర్వహించనున్నట్లు డీఈవో పి.మదన్ మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు బోనోఫైడ్ సర్టిఫికెట్‌తో హాజరుకావాలని, గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు తరుపున ఆడతారని చెప్పారు. ఆర్చరీ క్రీడాకారులు ఎన్.నర్సింహారెడ్డి(పీడీ జడ్పీహెచ్ఎస్ దోమకొండ పాఠశాలలో)కి రిపోర్ట్ చేయాలని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యనిర్వహణ కార్యదర్శి పి. వెంకటి తెలిపారు.

తెలుగు అధ్యాపకుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా తాత్కలిక పద్ధతిన పనిచేయడానికి ఎంఏ తెలుగు, నెట్, పీహెచ్‌డీ ఉన్న వారు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ, విశ్రాంత అభ్యర్థులు కళాశాల తెలుగు శాఖలో సంప్రదించాలన్నారు.

డీ-ఫార్మసీ కోసం దరఖాస్తు చేసుకోవాలి

నిజామాబాద్ అర్బన్: ప్రభుత్వ మహిళ సాంకేతిక కళాశాలలో డీ-ఫార్మసీ సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీ, ఎంపీసీ అర్హత కలిగిన విద్యార్థినులు 31వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 99123 42062 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కౌలాస్‌నాలాకు ‘పొరుగు’ దెబ్బ

- ప్రాజెక్టు ఎగువన అక్రమ కట్టడాలు
- నిండని డ్యాం.. ఆందోళనలో రైతులు


కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న సోపూర్ మత్తడి

జుక్కల్: జుక్కల్, బిచ్కుంద మండల ప్రజలకు వరదప్రాయనిగా ఉన్న కౌలాస్ నాలా ప్రాజెక్ట్ కష్టాల కొలిమిలో కొట్టుమిట్టాడుతోంది. తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్ర సరిహద్దులో కౌలాస్‌నాలా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్ట్ నీటి మట్టం 458 మీటర్లు కాగా ప్రాజెక్ట్ కింద 9 వేల ఏకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్ట్ ప్రారంభ దశలో ఉన్న కళ నేడు కాన రాకుండా పోతోంది. ప్రాజెక్ట్ కింద ఆయకట్టు సాగు ప్రతి సంవత్సరానికి తగ్గుతూ వస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ నీటితో జుక్కల్ మండలంలోని ఆయిదు గ్రామాలకు బిచ్కుంద మండలంలోని మూడు గ్రామాలకు సాగు నీరు అందించేంది. ప్రస్తుతం ఈ నీటి ప్రవాహం ఒక మండలానికే పరిమితమవుతోంది.

నాడు ఏడూర్..నేడు సోపూర్

కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ ప్రారంభం నుంచి మహారాష్ట్రలోని ఏడూర్ వాగు, కర్నాటకలోని కరంజి వాగుల నుంచి నీటి ప్రవాహం వచ్చేది. ప్రాజెక్ట్ ఎగువ భాగంలో ప్రధాన వాగులపై అడ్డుకట్టలు కడుతుండడంతో కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. 2009లో మహారాష్ట్ర ప్రభుత్వం ఏడూర్ వాగు ప్రాంతంలో 1టీయంసీ నీటి సామార్థ్యంతో ఏడూర్ ప్రాజెక్ట్‌ను నిర్మాణం చేపట్టింది. కౌలాస్ నాలాపై అక్రమ కట్టడంపై పలు ఆందోళనలు చేపట్టినా గత పాలకులు పట్టించుకోలేదు. అప్పటి నుంచి ప్రాజెక్ట్‌లో నీరు చేరడం లేదు. ప్రస్తుతం జుక్కల్ మండలం సోపూర్ గ్రామ శివారులో కర్నాటక ప్రభుత్వం నీటి నిల్వ వంతెన(బ్రిడ్జి కం బ్యారేజీ) నిర్మాణం చేపడుతుండడంతో కౌలాస్‌నాలా ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నిర్మాణంతో కౌలాస్ ప్రాజెక్ట్‌లో చేరే సగం టీయంసీ నీరు కూడా నిలిచి పోతుంది.

తగ్గిన ఆయకట్టు సాగు

కౌలాస్‌నాలా ప్రాజెక్ట్ మొదట్లో ఆయకట్టు కింద 9వేల ఏకరాలకు నీరందించేది. ప్రతీ సంవత్సరం ఆయకట్టు సాగు తగ్గుతోంది. జుక్కల్ మండలంలోని ఆయిదు గ్రామాలకు బిచ్కుంద మండలంలోని 3 గ్రామాలకు నీరందించాల్సిన ప్రాజెక్ట్ ఒక మండలానికే పరిమితమయ్యింది. ఆయకట్టు కింద 4వేల ఏకరాలకు మాత్రమే సాగు నీరు అందుతోంది. కౌలాస్‌నాలా ప్రాజెక్ట్‌పై అక్రమ కట్టడాలు, ఆయకట్టు కింద సాగు తగ్గడంపై అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

అధునాతన హంగులతో జీపీ భవనం

నేడు ప్రారంభించనున్న మంత్రి జూపల్లి


భిక్కనూరులో నిర్మించిన భవనం

భిక్కనూరు(కామారెడ్డి): భిక్కనూరు గ్రామపంచాయతీ భవనం జిల్లాలోనే అన్ని గ్రామపంచాయతీ భవనాల కంటే అధునాతన హంగులతో నిర్మించారు. రూ.41 లక్ష వెచ్చించి ఈ భవనాన్ని రెండతస్తులుగా నిర్మించారు. ప్రజలు కూర్చుండేందుకు అవసరమైన హాలు, పాలకవర్గం కూర్చుండేందుకు మరో గది, సర్పంచ్‌కు ఒక గది, ఈఓకు ఒక గది, సిబ్బందికి మరోగది, కంప్యూటర్, రికార్డులకు ప్రత్యేక గదిని నిర్మించారు. ఈ భవనాన్ని మంగళవారం పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. ఈ భవనం మాదిరిగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ భవనాలను నిర్మించేందుకు అధికారులు నమూనాలను అన్ని గ్రామ పంచాయతీలకు పంపించారు.

ప్రభుత్వ విప్ సహకారంతో..



ప్రభుత్వవిప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంపగోవర్ధన్ సహకారంతోనే భవనాన్ని ఆధునిక హంగులతో నిర్మించాం. ఆయన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.26 లక్షలను మంజూరు చేయగా గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.15 లక్షలను వెచ్చించాం.

– నర్సింహారెడ్డి, సర్పంచ్, భిక్కనూరు

సీపీఎస్ రద్దు చేయాలి


జేసీ సత్తయ్యకు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ సత్తయ్యకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో జాక్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ర్యాలీగా బయలుదేరి కలేక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. జాక్టో ప్రతినిధులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో లక్ష 20 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు సీపీఎస్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం వీరికి భరోసా లేని, భద్రత కరువైన భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాక్టో ప్రతినిధులు ఎంఏ హదీ, ప్రవీన్‌కుమార్, సత్యనారాయణ, అంజయ్య, సుమిత్రానంద్, మనోహర్, రవీందర్, ప్రవీన్‌నాయక్, వెంకటి పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన


మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): బాన్సువాడ డిపో కండక్టర్లకు, డ్రైవర్లకు పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష సోమవారం నాల్గవ రోజుకు చేరింది. కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. టీఎంయు డిపో కార్యదర్శి గిరిధర్ మాట్లాడుతూ బాన్సువాడ–నిజామాబాద్ రూట్‌లో ప్రతి రోజు 4 ట్రిప్పుల డ్యూటీ చేసే కార్మికులకు గతంలో స్పెషల్ లీవ్ ఇచ్చేవారని, ప్రస్తుతం 8 గంటల పని చేస్తున్నప్పటికీ ఓటిగా మారుస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఉండే మాదిరిగానే స్పెషల్ లీవ్‌లు ఇవ్వాలని ఆయన సూచించారు. దీక్షలో కార్మికులు చంద్రకాంత్, కుమార్, జీఆర్.గౌడ్, అంబాజీ, శంకర్, గంగారం, మారుతి, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సీఈవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి): మాచారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో చంద్రారెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండలంలోని సోమార్‌పేట్‌కు చెందిన బానోత్ సంగ్యా సోమవారం జిల్లా కలెక్టర్ సత్యనారాయణకు ఫిర్యాదు చేశాడు. తన భూమికి సంబంధించి పంట రుణం పొందడానికి నో డ్యూ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయగా డబ్బులు డిమాండ్ చేస్తూ ఇప్పటికీ ఇవ్వడం లేదని సంగ్యా ఆరోపించాడు. ‘నీ ఇష్ట మొచ్చిన చోట చెప్పుకో’ అంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. సీఈవోపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

పరిహారం చెల్లించండి


రాస్తారోకో చేస్తున్న రైతులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గతయేడు భారీ వర్షాలతో మునిగిన పంటలకు సంబంధించి ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట టీడీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ ఒడ్డేపల్లి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బైఠాయించి ధర్నా చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తోందన్నారు. పంటలు చేతికోచ్చే తరుణంలో మునగడం వల్ల రైతులకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. యేడాది గడుస్తున్నా ప్రభుత్వం పరిహారం చెల్లించకపోవడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో ఉన్న పోచారం ప్రాజెక్టు అభివృద్ధిని ప్రభుత్వం విస్మరించిందన్నారు. ప్రస్తుతం పోచారం ప్రాజెక్టు మెదక్ జిల్లా పరిధిలో ఉందా, కామారెడ్డి జిల్లా పరిధిలో ఉందా అనే విషయాన్ని తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. తహసీల్దార్ మంత్రునాయక్‌కు వినతపత్రాన్ని సమరిప్ంచారు. ధర్నాకు మండల రైతు నాయకుడు బొల్లు నర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మనోహర్‌రెడ్డి రైతులకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ధనుంజయ, నాయకులు రాజ్‌దాస్, జలంధర్ రెడ్డి, జనార్దన్‌రెడ్డి, పర్వతరావు తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ ఎస్పీకి తొమ్మిది ఫిర్యాదులు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయి. ఎస్పీ శ్వేతారెడ్డి ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఫోన్‌లో ఫిర్యాదులను స్వీకరించారు. కామారెడ్డి నుంచి 4, బాన్సువాడ, బిచ్కుంద, నస్రూల్లాబాద్, జుక్కల్, ఎల్లారెడ్డి పోలీస్‌స్టేషన్ల పరిధిలో నుంచి ఒక్కో ఫిర్యాదు చొప్పున వచ్చినట్లు అధికారులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలను ఎస్పీ ఆదేశించారు.

ట్రాన్స్‌కో అధికారుల వైఖరికి నిరసనగా రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న గణేశ్ మండపాల నిర్వాహకులు

ఆర్మూర్: విద్యుత్ శాఖ అధికారుల వైఖరికి నిరసనగా ఆర్మూర్ పట్టణానికి చెందిన గణేశ్ మండపాల నిర్వాహకులు సోమవారం నిజాంసాగర్ కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో చేపట్టారు. అనుమతి లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న గణేశ్ మండపాల నుంచి విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం రాత్రి మైక్ సెట్, ఆంప్లిఫయర్, ఎల్ఈడీ విద్యుత్ దీపాలను దౌర్జన్యంగా తీసుకెళ్లారు. ఉదయమే డీడీలు చెల్లిస్తామని చెబుతున్నా.. వినకుండా విద్యుత్ ఉపకరణాలను దౌర్జన్యంగా తీసుకెళ్లడాన్ని నిరసిస్తూ నిర్వాహకులు రాస్తారోకో చేపట్టారు.

పెన్షన్ ఉద్యోగుల హక్కు

నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్అర్బన్): సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని, పెన్షన్ సాధించడమే ఉద్యోగుల హక్కుగా ఉద్యమిస్తామని టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అన్నారు. సోమవారం టీఎన్‌జీవోఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిరసన కార్యక్రమంపై పోస్టర్ల ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులకు నష్టమేనన్నారు. ఉద్యోగులకు జరిగిన అన్యాయంపై ఈనెల 30 నుంచి నిరసనలు చేపడతామన్నారు. ఉద్యోగులకు పాతపెన్షన్ విధానంను ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. టీఎన్‌జీవోఎస్ జిల్లా కార్యదర్శి సతీష్‌రెడ్డి, నాయకులు నరహరి, ప్రసాద్, సుమన్, శ్రావణ్, శేఖర్, వెంకన్న, గంగాధర్, రంజీ, రాజేశ్వర్ పాల్గొన్నారు.



రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు ఉమ్మడి జిల్లా క్రీడాకారు జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేదు. గ్రామీణ స్థాయి ఎదిగి జాతీయ, అంతర్జాతీయంగా జిల్లా పేరున తున్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చం దేశవ్యాప్తంగా క్రీడా దినోత్సవంగా జ ధ్యానచంద్ 1905 ఆగస్టు 29న అలహాబాద్‌లో జన్మించాడు. ఆయ నుంచి క్రీడలపై ఆసక్తి ఉండేది. హాకీలో ధ్యా చిరస్మరణీయ విజ ఒలింపిక్ గేమ్స్‌లో భ 1928, 1932, 193 బంగారు పతకాలు సాధించా ధ్యాన్‌చంద్ సేవలు గుర్తించి ఆయన పు జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాల క్రీడాకారుల గురించి ప్రత్యేక కథనం..

▪ క్రీడాకారుల ఖిల్లా.. ఉమ్మడి జిల్లా ▪ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో
▪ ఆదర్శంగా నిలుస్తున్న క్రీడాకారులు ▪ నేడు జాతీయ క్రీడాదినోత

హాకీ తేజం.. యెండల సౌందర్య..



నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్) : జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన యెండల సౌందర్య భారత హాకీ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. సౌందర్యకు చిన్ననాటి నుంచి క్రీడల్లో ఆసక్తి కనబర్చేది. చంద్రకళ, సాయిలులు సౌందర్య అమ్మానాన్నలు. నగరంలోని మాడ్రన్ స్కూల్‌లో చదివేటప్పుడు హాకీ కోచ్ మక్బుల్ ప్రత్యేకంగా సౌందర్యకు శిక్షణ ఇచ్చారు. సౌందర్య ఆర్థికంగా ఎలాంటి సహకారం లేకున్నా.. ఆటల్లో తనదైన శైలిలో రాణించింది. జిల్లా నుంచి మొట్టమొదటి క్రీడాకారిణిగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. ప్రపంచ హాకీలో భారత జట్టుకు వైస్‌కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది.

క్రికెట్ రాణి.. స్నేహామోరే..



జిల్లా నుంచి క్రికెట్‌లో రాణిస్తున్న స్నేహమోరే అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. కూతురిలో క్రికెట్‌పై ఆసక్తిని గుర్తించిన తండ్రి విజయ్ క్రికెట్‌లో మెలకువలపై శిక్షణ ఇప్పించాడు. ఎల్లప్పుడూ కూతురు వెంట ఉంటూ ప్రత్యేకంగా సాధన చేయించాడు. బాలురకు ధీటుగా స్నేహమోరే క్రికెట్‌లో తన షాట్‌లతో ఆకట్టుకుంది. ఇప్పటి వరకు జిల్లా నుంచి క్రికెట్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. క్రికెట్ అంటేనే జిల్లాలో స్నేహామోరే పేరు గుర్తుకు తెచ్చేలా తన ఆటతీరును ప్రదర్శిస్తోంది.

బాక్సింగ్ క్వీన్ నిఖత్..



జిల్లాకేంద్రానికి చెందిన నిఖత్‌జరీన్ బాక్సింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించింది. కోచ్ శంశోద్దీన్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది అనతికాలంలోనే పతకాలు సాధించింది. నిఖత్ జరీన్‌కు బాక్సింగ్‌పై ఉన్న మక్కువను గుర్తించిన తండ్రి జమీల్‌అహ్మద్ కోచ్ శంశోద్దీన్ వద్ద శిక్షణ ఇప్పించారు. నగరంలోని నిర్మల హృదయ స్కూల్‌లో 10వ తరగతి, కాకతీయలో ఇంటర్ పూర్తిచేసిన నిఖత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఏవీ కాలేజీలో డిగ్రీ చదువుతోంది. ఇప్పటివరకు అంతర్జాతీయ స్థాయి బాక్సింగ్‌లో పలుసార్లు పతకాలు సాధించింది. జిల్లా కీర్తిని చాటుతోంది.

ఫుట్‌బాల్‌లో సౌమ్య..



కోచ్ నాగరాజు ప్రోత్సాహంతో జిల్లాకు చెందిన గగులోత్ సౌమ్య అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్‌లో రాణిస్తోంది. సౌమ్యలో ప్రతిభ గుర్తించిన కోచ్ నాగరాజు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చాడు. దీంతో సౌమ్య ఫుట్‌బాల్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు కీర్తిప్రతిష్టలు తెచ్చింది. పతకాలు తీసుకరావడమే కాకుండా తాను ఏమిటో నిరూపించుకుంది. ఫుట్‌బాల్‌లో అంతర్జాతీయ స్థాయిలో ఎదగడం మామూలు విషయం కాదు. అతి చిన్నవయసులోనే (10వ తరగతిలోనే) ఆ ఘనత సాధించింది. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న సౌమ్య మరింత మెరుగైన శిక్షణ పొందుతోంది.

ప్రజావాణికి వినత

జనహితను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికే కాకుండా ప్రతిరోజు వచ్చి జనహితలో ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఆన్‌లైన్‌లో జిల్లాలో ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చని ఇటీవలే కలెక్టర్ ప్రకటించినా.. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. దీంతో జనహితను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాలలు ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అందజేసిన సమస్యల పరిష్కారానికి గాను గత వారం శాశ్వత జనహిత కేంద్రాన్ని ప్రారంభించారు. గతవారం, ఈవారం కలిపి 260 ఫిర్యాదుల వరకు రాగా వీటిలో అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి 97, పంచాయితీరాజ్ 22 ఫిర్యాదులు, గ్రామీణాభివృద్ధికి సంబంధించి 22, మున్సిపల్‌కు సంబంధించి 14 ఫిర్యాదులు రాగా, 20 ఫిర్యాదులు మాత్రమే పరిష్కారమయ్యాయి.



సమస్య వింటున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

అటవీ అధికారులు బెదిరిస్తున్నరు..

– రెడ్డిపేట తండా, అన్నారం తండావాసులు, రామారెడ్డి మండలం

అన్నారం గ్రామ పరిధిలో కొన్నేళ్ల నుంచి సాగు చేస్తున్న పంట భూముల్లో అటవీ అధికారులు కాలువలు తీస్తున్నారు. వేసిన మక్కపంటను సైతం నాశనం చేశారు. సర్వేనంబర్ 381, 93, 411, 394, 395, 1179, 410 తదితర సర్వేనంబర్లలో అటవీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అటవీ భూమి అని అంటున్నారు. పంట భూముల వద్దే మా ఇండ్లు ఉన్నాయి. భూములు కోల్పోతే మాకు బతుకుదెరువు లేకుండా పోతుంది. రెవెన్యూ అటవీశాఖ అధికారులతో సర్వే జరిపించి న్యాయం చేయాలి.



చెరువు అలుగు ఎత్తు తగ్గించండి..

– రత్నాపూర్ రైతులు, ఎల్లారెడ్డి మండలం

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి చెరువు అలుగు పెంచడంతో రత్నాపూర్ శివారులోని 15 ఎకరాల పంట భూములు చెరువులో మునిగిపోయాయి. మా పంట పొలాలు నీట మునిగిపోవడంతో దిక్కుతోచకుండా ఉన్నాం. చెరువు అలుగు ఎత్తు తగ్గిస్తే మా భూముల వరకు నీరు రాకుండా ఉంటుంది. పరిశీలించి తగిన న్యాయం చేయాలి.



జనావాసాల మధ్య మాంసం వ్యర్థాలు..

– గ్రీన్‌సిటీ వాసులు, సిరిసిల్లారోడ్, కామారెడ్డి

కామారెడ్డి సిరిసిల్లా రోడ్‌లోని రేణుకాదేవి ఆలయం ఎదుట గ్రీన్‌సిటిలో యేడాది కాలంగా మాంసం విక్రయదారులు వ్యర్థాలను నివాసాల మధ్య పడేయడంతో దుర్గంధం వ్యాపిస్తుంది. కుక్కలు, పందులు పెరిగిపోయాయి. కుక్కల బెడద ఉంది. ఎన్నిసార్లు చెప్పినప్పటికి మాంసం విక్రయదారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదు. మాంసం విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి.

సహాయం అందించాలి..

– బుర్రి పద్మ, పోతంగల్ కలాన్, గాంధారి మండలం

నా భర్త బుర్రి శ్రీనివాస్‌రెడ్డి 2014 ఆగస్టు 27న పాముకాటుతో మృతిచెందాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేదు. సీఎం సహాయ నిధి కోసం కోసం దరఖాస్తు చేసుకున్నా. ఇప్పటికి మంజూరు కాలేదు. ఆర్థిక సహాయమందించాలి.

ప్రమాదం చేసి పట్టించుకోవడం లేదు..

– ఎ.గోపాల్, మల్లాపూర్, మద్నూర్ మండలం

నా బిడ్డ అర్చన ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదువుకుంటుంది. ఇటుక లారీని పాఠశాల వద్ద నిలిపి ఫీల్డ్ ఆఫీసర్ మారుతి ఇటుకలు దింపుతుండగా నా బిడ్డపై ఇటుకలు పడి కాలు విరిగింది. చికిత్స కోసం ఖర్చులు ఇస్తామని ఇవ్వలేదు. ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి.

తండాకు రోడ్డు వేయాలి..

– సంతోష్, లేతమామిడి తండా, రాజంపేట మండలం

రాజంపేట మండలం గుండారం గ్రామపంచాయితీ పరిధిలో లేత మామిడి తండాకు రోడ్డు లేక తండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విజ్ఞప్తులు చేసినప్పటికి రోడ్డు వేయడం లేదు. గుండారం వాగు పారినప్పుడు ఇబ్బందులు పడుతున్నాం. రహదారి నిర్మించి సమస్య తీర్చాలి.

పాసుబుక్‌లో నమోదు చేయడం లేదు..

– వి.రాజేశ్వర్‌రావు, సంగోజివాడి, తాడ్వాయి మండలం

సంగోజివాడి శివారులో ఉన్న నా భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికి నా ముగ్గురు కొడుకుల పేరిట భూమిని 2004 సంవత్సరంలో బదలాయించారు. పంటరుణం కూడా పొందాను. ప్రస్తుతం పహానీ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. రెవెన్యూ అధికారులకు విన్నవించినప్పటికి పట్టించుకోవడం లేదు. విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.

...లు.
...నుంచి
...కు నిలబెడు
...ద్ జయంతిని
...రుపుకుంటారు.
...ఉత్తరప్రదేశ్‌లోని
...నకు చిన్నప్పటి
...్యన్‌చంద్ భారత్‌కు
...యాలనందించారు.
...ారత్ తరపున ఆడి
...6 సంవత్సరాల్లో
...ు. ప్రభుత్వం
...ట్టిన రోజును
.... నేడు
...ోని

...ో రాణిస్తూ..
...్సవం

వాలీబాల్‌లో రాణిస్తున్న అనిల్



కమ్మర్‌పల్లి(బాల్కొండ) : మండలకేంద్రానికి చెందిన పదోతరగతి విద్యార్థి పత్రి అనిల్ వాలీబాల్‌లో రాణిస్తున్నాడు. పాఠశాలల క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. 2014లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాడు. 2015లో హైదరాబాద్‌లో, 2016లో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్–14 బాలుర విభాగంలో రాష్ట్ర జట్టు తరపున ఆడి బెస్ట్ స్ట్రైకర్‌గా ఎంపికయ్యాడు. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఎంతో ఇష్టమంటున్న అనిల్ వాలీబాల్‌లో రాణించి స్పోర్ట్స్ కోటాలో పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తానంటున్నాడు. అలాగే టెన్నిస్ బాల్ క్రికెట్‌లో ప్యాట ప్రీతి రాణిస్తోంది. వివిధ టోర్నమెంట్‌లలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తోంది. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న ప్రీతి బెస్ట్ ప్లేయర్‌గా గుర్తింపు పొందింది.

ఆటల్లో మేటి.. ప్రియాంక, సుప్రియ..





బాన్సువాడ టౌన్ (బాన్సువాడ) : నిరుపేద కుటుంబానికి చెందిన ప్రియాంక, సుప్రియలు జాతీయస్థాయి క్రికెట్‌లో ప్రతిభ చాటారు. మండలంలోని కొత్తాబాదికి చెందిన కిషన్–పంగిబాయి దంపతులకు కేతావత్ ప్రియాంక, సుప్రియలు ఇద్దరు కూతుళ్లు. కొత్తాబాది ఉన్నత పాఠశాలలో చదివిన ఈ అక్కాచెల్లెళ్లు రాష్ట్ర, జాతీయస్థాయి క్రికెట్‌లో ప్రతిభ కనబర్చారు. పీఈటీ సురేందర్ సహకారంతో జాతీయ స్థాయిలో రాణించారు. బెంగుళూర్‌లో జరిగిన హెచ్‌సీఏ అండర్–16, గుంటూర్‌లో జరిగిన హెచ్‌సీఏ అండర్–19లో, కేరళలో జరిగిన హెచ్‌సీఏ అండర్–18లో, జమ్‌షెడ్‌పూర్‌లో జరిగిన సీనియర్ టీ–20లో, కేరళలో జరిగిన అండర్–23లో వీరు ప్రతిభ కనబర్చారు.

అర్చరీలో అక్కాచెల్లెళ్ల సత్తా

దోమకొండ (కామారెడ్డి) : బీడీ కార్మిక కుటుంబానికి చెందిన అక్కాచెల్లెల్లు జాతీయస్థాయి అర్చరీలో రాణిస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించి పలువురి మన్ననలు పొందుతున్నారు. దోమకొండకు చెందిన బొంబొతుల రాజనర్సాగౌడ్, చంద్రకళ దంపతుల సంతానమైన నవ్యశ్రీ, అఖిలలు జాతీయ అర్చరీ పోటీల్లో రాణిస్తున్నారు.

జాతీయస్థాయిలో పలు పతకాలు

రాష్ట్ర జట్టు తరపున ఈ అక్కాచెల్లెళ్లు సత్తా చాటారు. ఇంటర్ పూర్తి చేసిన నవ్యశ్రీతోపాటు చెల్లెలు అఖిల కూడా హైదరాబాద్‌లోని సాయి స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికైంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం తరపున పలు పతకాలు సాధించారు. హైదరాబాద్, వైజాగ్, విజయవాడ, వరంగల్ తదితర పట్టణాలతో పాటు జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లో రాష్ట్ర జట్టు తరపున అర్చరీలో పతకాలు సాధించారు. నవ్యశ్రీ ఇప్పటివరకు 14పతకాలు సాధించగ, అఖిల 8 పతకాలు సొంతం చేసుకుంది. విజయవాడలో ఇటీవల జరిగిన అంతరాష్ట్ర పోటీల్లో గెలుపొందిన రాష్ట్ర జట్టులోని నలుగురిలో అఖిల కూడా ఉంది. జాతీయ స్థాయిలో రాణిస్తున్న నవ్యశ్రీ, అఖిలలను పలువురు ప్రముఖులు అభినందించారు. దోమకొండలోని గడీకోటలో కామినేని అనిల్‌కుమార్ ఏర్పాటు చేసిన అర్చరీ ఉచిత శిక్షణలో వీరు రాటుదేలారు.





సాధన చేస్తున్న నవ్యశ్రీ, పతకాలతో నవ్యశ్రీ, అఖిల

గ్రామీణ కుసుమాలు..



మలేషియాకు వెళ్తున్న నల్లవెల్లికి చెందిన క్రీడాకారులు

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్) : మండలంలోని నల్లవెల్లికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దిలీప్, రాజేశ్, అరవింద్‌లు త్రోబాల్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. 2016లో నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టులో వీరు సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వీరి జట్టు రెండోస్థానంలో నిలిచింది. ఢిల్లీలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా వీరు పాల్గొన్నారు. ఇటీవల హైదరాబాద్ విల్లా మేరీ స్కూల్లో జరిగిన సెలెక్షన్స్‌లో పాల్గొని మలేషియాలో జరిగే త్రోబాల్ ఏషియన్ చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు ఎంపికయ్యారు. మలేషియాలోని సియాలాన్‌లో నేడు, రేపు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు వారు ఆదివారం రాత్రి బయలుదేరి వెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన రుచిత, గణేష్‌లు కర్ణాటకలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లారు. పీఈటీ సంతోష్ ఠాగుర్ శిక్షణతోనే ఈ స్థాయిలో ఉన్నామని, ప్రోత్సాహం అందిస్తే మరిన్ని విజయాలు సాధిస్తామంటున్నారు.

...తులు, ఫిర్యాదులు



ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తున్న నిజామాబాద్ ఇంచార్జ్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, అధికారులు

ఇందూరులో 46 ఫిర్యాదులు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఇంచార్జ్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ శ్రీధర్‌లు వినతులను స్వీకరించారు.

రుణం మంజూరు చేయాలి..

2014–15 సంవత్సరానికి గాను బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. 7వేల మందికి, 150 సొసైటీలకు రుణం మంజూరైందని కానీ నిధులు రాలేదన్నారు.

ఆర్మూర్ గురుకుల పాఠశాలలో సమస్యలు..

ఆర్మూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో సమస్యలు తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్‌కు వచ్చారు. 320 మంది విద్యార్థులకు తొమ్మిది మంది టీచర్లే ఉన్నారని, దీంతో సిలబస్ పూర్తి కాలేదన్నారు. టీచర్ల కొరత, వసతులు కల్పించాలని కోరారు.

డీజేలకు అనుమతివ్వాలి..



గణేశ్ మండపాల వద్ద, నిమర్జన కార్యక్రమాల్లో డీజే, సౌండ్ సిస్టంకు అనుమతివ్వాలని, ఇందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని కోరుతూ... సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండపాల వద్ద కరెంట్ బిల్లును ప్రభుత్వమే భరించాలని, గణేశ్ మండలపాల వద్ద ఆధార్ కార్డులు, వివరాల సేకరణ చేయకుండా చూడాలన్నారు. హిందువుల పండగకు ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని, ఆనందంగా జరుపుకునే పండగకు అధికారులకు సహకరించాలన్నారు. అలాగే నిమర్జన సమయంలో ఇబ్బందులు లేకుండా రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరారు.

క్వారీని రద్దు చేయాలి..

క్వారీని రద్దు చేయాలని కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ పాలక వర్గసభ్యులు కలెక్టరేట్‌కు వచ్చారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి గ్రామ సర్పంచ్ హసి మాట్లాడుతూ... నర్సాపూర్ పోతుగుట్ట వద్ద సర్వే నెంబర్ 53లో గ్రామ పంచాయతీ అనుమతి, తీర్మాణం లేకుండా క్వారీని నడుపుతున్నారు. చట్ట విరుద్ధంగా జనావాసాల మధ్య క్వారీని నడపుతున్నారు. దీంతో ప్రజలు, పంట పొలాలకు హాని కలుగుతుంది. ఇదే దారిలో హనుమాన్ ఆలయం, పాఠశాలల ఉండడంతో బాంబు పేలుళ్లతో అక్కడికి వెళ్లడానికి భయపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన క్వారీని తొలగించడానికి చర్యలు చేపట్టాలి.



కుల బహిష్కరణ చేశారు..



కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మోర్తాడ్ మండలం గాండ్ల పేట్ గ్రామానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఇంటి పెద్ద గంగు మాట్లాడుతూ... కూతురు రమ్య ప్రేమ వివాహం చేసుకుందని, భర్త వేధింపుల కారణంగా కుల పెద్దలతో మాట్లాడి భర్తతో కలిసి పంచాయతీ చేశారని, ఇందుకు కులపెద్దలు అన్యాయంగా రమ్యకు రూ.80వేల జరిమానా విధించారని చెప్పారు. కూతురికి జరిగిన అన్యాయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై ఎలాంటి జరిమాన కట్టవద్దని చెప్పారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కులపెద్దలు మా కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశారని తెలిపారు. కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకుని తన కుటుంబానికి న్యాయం చేయాలని ఇంచార్జ్ కలెక్టర్‌ను రమ్య వేడుకుంది.

ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేయాలి..

మంచిప్ప వద్ద నూతనంగా ప్రతిపాదించిన ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేసి గతంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నమూనా ప్రకారం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ... మంచిప్ప కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితుల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిటీ చైర్మన్ గోవూరు భూపతిరెడ్డి మాట్లాడుతూ... మంచిప్ప వద్ద చేపట్టే ప్రాజెక్టు నిర్మాణంతో అమ్రాబాద్ పంచాయతీ పరిధిలోని నాలుగు తండాలు, బైరాపూర్ పంచాయతీ పరిధిలోని నాలుగు తండాలు, మంచిప్ప గ్రామం ముంపునకు గురవుతున్నాయన్నారు. తాతల కాలం నాటి నుంచి ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకున్నామని, ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రాజెక్టు నిర్మాణంతో తమకు నష్టం జరుగుతుందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నమూనా ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఎలాంటి నష్టం ఉండదన్నారు.



గ్రామాలలో కొనసాగుతున్న భూసార పరీక్షలు

- క్లస్టర్‌కు ఒక మినీ సాయిల్ టెస్టింగ్ కిట్‌ల కేటాయింపు
- అన్ని క్లస్టర్‌లలో భూసార పరీక్షలను పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశం
- భూసార పరీక్షల అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ



మట్టి నమూనాలను పరీక్షిస్తున్న ఏఈవో

మోర్తాడ్(బాల్కొండ): భూసార పరీక్షల ద్వారా పంటల సాగు విధానంలో అవసరమైన మార్పులు తీసుకరావడం కోసం కేంద్ర ప్రభుత్వం సాయిల్ హెల్త్ కార్డులను జారీ చేసే ప్రక్రియకు నాంది పలికింది. సాయిల్ హెల్త్ కార్డుల జారీలో భాగంగా గ్రామాలలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు భూసార పరీక్షలను నిర్వహిస్తున్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో 718 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వ్యవసాయ శాఖ క్లస్టర్‌లు 185 ఉండగా ఒక్కో క్లస్టర్‌కు ఒక ఏఈవో పని చేస్తున్నారు. క్లస్టర్‌కు ఒక మినీ సాయిల్ టెస్టింగ్ కిట్‌ను ప్రభుత్వం అందించింది. ఈ కిట్ విలువ రూ.లక్ష వరకు ఉంటుంది. గతంలో భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలను సేకరించి వాటిని నిజామాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించేవారు. ఇప్పుడు అలా కాకుండా స్థానికంగానే భూసార పరీక్షలను నిర్వహించవచ్చు. సాయిల్ టెస్టింగ్ కిట్‌లను సరఫరా చేయడానికి ముందుగానే ఏఈవోలు తమ క్లస్టర్ పరిధిలో వివిధ పంట పొలాలకు సంబంధించిన 150 రకాల మట్టి నమూనాలను సేకరించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో మట్టి నమూనాలను నిలువ ఉంచి మినీ సాయిల్ టెస్టింగ్ కిట్‌లతో మట్టిని పరీక్షిస్తున్నారు. గతంలో ఖరీఫ్, రబీ సీజన్‌లకు వేరు వేరుగానే మట్టి నమూనాలను సేకరించి పరీక్షలను నిర్వహించేవారు. రెండు జిల్లాల్లోని 718 గ్రామ పం చాయతీల్లో 2017–18కు గాను 50 శాతం గ్రామాలకు ఇప్పుడు భూసార పరీక్షలను నిర్వహిస్తున్నారు. మిగిలిన గ్రామాలలో 2018–19లో భూసార పరీక్షలను నిర్వహించనున్నారు. ఒక కిట్‌తో 150 వరకు మట్టి నమూనాలను పరీక్షించవచ్చు. అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులిస్తారు.

భూసార పరీక్షల వల్ల ప్రయోజనాలు ఎన్నో..

భూసార పరీక్షల వల్ల ప్రయోజనాలు ఎన్నో కలుగనున్నాయి. నత్రజని శాతం భూమిలో ఎక్కువగా ఉంటే ఆ రకం ఎరువులను తక్కువగానే వినియోగించడానికి అవకాశం ఏర్పడుతుంది. భూసార పరీక్షల వల్ల భూమిలో ఉన్న నత్రజని శాతం ఎంత, పోటాష్ శాతం ఎంత, ఏ రకమైన పంటల సాగుకు నేల అనుకూలం అనే విషయాలను తెలుసుకోవచ్చు.

లక్ష్మిపై కనికరం లేదా?

- ప్రాజెక్టు నీటి మట్టం 1,069 అడుగులకు చేరినా స్పందించని అధికార యంత్రాంగం
- నీటి మట్టం 1,064 అడుగులు ఉంటేనే నీటిని విడుదల చేయవచ్చు
- ప్రశ్నార్థకంగా మారిన ఆయకట్టు రైతుల పరిస్థితి



లక్ష్మి కాలువకు నీటిని విడుదల చేయాలని ఆందోళన చేస్తున్న ఆయకట్టు రైతులు (ఫైల్)






పాలెం శివారులో నీరు అందక ఎండిపోతున్న వరి పంట, నీరు లేక బోసిపోతున్న లక్ష్మి కాలువ

మోర్తాడ్(బాల్కొండ): శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 1069 అడుగులకు చేరినా లక్ష్మి కాలువకు నీటిని విడుదల చేయడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుంది. లక్ష్మి కాలువకు నీటిని విడుదల చేయడానికి ప్రాజెక్టులో 1064 అడుగుల నీటి సామర్థ్యం ఉంటే సరిపోతుంది. ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరడంతో రెండు, మూడు రోజుల్లోనే నీటి మట్టం పెరిగింది. లక్ష్మి కాలువకు వంద క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే ఈ కాలువ కింద దాదాపు 50వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ కాలువపై నిర్మించిన ఎత్తిపోతల పథకాలకు సైతం నీరు అందుతుంది. లక్ష్మి కాలువ కింద వేంపల్లి, నవాబు, చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి, బోదెపల్లి ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. అలాగే నల్లూర్, ముప్కాల్, నాగంపేట్, కొత్తపల్లి, రెంజర్ల, శెట్‌పల్లి, ధర్మోరా గ్రామాలకు కూడా లక్ష్మి కాలువ ద్వారా నీరు అందుతుంది. లక్ష్మి కాలువ ప్రవహించే ఈ గ్రామాలలో రైతులు వరి పంటను ప్రధానంగా సాగుచేస్తున్నారు. ప్రాజెక్టులో నీటి మట్టం 1064 కంటే తక్కువగా ఉంటే లక్ష్మి కాలువకు నీరు అందదు. అయితే లక్ష్మి కాలువ ఆయకట్టు భూములు ఎండిపోకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఎత్తిపోతల పథకంను చేపట్టింది. సీఎం పర్యటన సందర్భంలో ఈ ఎత్తిపోతల పథకం ట్రయల్‌రన్‌ను నిర్వహించారు. ట్రయల్‌రన్ కూడా సక్సెస్ కావడంతో ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉన్నా లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తారని రైతులు ఆశించారు. ఎత్తిపోతల పథకంను వినియోగంలోకి తీసుకరాలేక పోయినా ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటి మట్టంను దృష్టిలో ఉంచుకుని నీటిని విడుదల చేయవచ్చు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న పరిస్థితుల్లో లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం ఎంతో అవసరం ఉంది. కాకతీయ కాలువ ద్వారా రోజుకు 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్న అధికారులు, లక్ష్మి కాలువ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని రైతులు పలుమార్లు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. లక్ష్మి కాలువ ద్వారా నీరు విడుదల చేయకపోతే ఆయకట్టు కింద ఉన్న 50వేల ఎకరాల భూముల్లో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారనుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఇతర ఉన్నతాధికారులు స్పందించి లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి



లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేసే విషయంలో ప్రభుత్వం స్పందించాలి. లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే చౌట్‌పల్లి హన్మంత్‌రెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులను నింపుకోవడానికి అవకాశం ఉంది.

– రొక్కం మురళి, రైతు, తిమ్మాపూర్

నీటి విడుదలలో నిర్లక్ష్యం తగదు



లక్ష్మి కాలువ ద్వారా నీటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం తగదు. ఆయకట్టు రైతుల ప్రయోజనాలను కాపాడటానికి ప్రభుత్వం స్పందించాలి. ప్రాజెక్టులో నీటి మట్టం పెరిగినా నీటిని విడుదల చేయకపోవడం సరికాదు.

– వెంకటేశ్, రైతు, తిమ్మాపూర్

కళలతో యువతను దారిలో పెట్టాలి

- కలెక్టర్ సత్యనారాయణ
- ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం
- అలరించిన నృత్యాలు, గీతాలు



కలెక్టర్‌కు పెన్నులు, పుస్తకాలను అందజేస్తున్న కళాకారులు



టేక్రియాల్ కళాకారుల ప్రదర్శన



జానపద జాతర ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ




పాటలు పాడుతున్న కళాకారులు

కామారెడ్డి క్రైం(కామారెడ్డి): కళాకారుల కళా ప్రదర్శనలతో మనస్సు ఉప్పొంగుతుందని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. పెడదారి పడుతున్న యువతను సరైన మార్గంలో తీసుకువచ్చేందుకు కళాకారులు తమవంతు కృషి చేయాలని సూచించారు. ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా జిల్లాకేంద్రంలో జానపద జాతర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జానపద క ళాకారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించా రు. అనంత రం పార్శిరాములు కళ్యాణ మండపంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతున్న ఈ కా లంలో కళకు ఆదర ణ తగ్గుతుందన్నారు. ప్రతి ఒ క్కరూ జానపద కళలను పెంచిపోషించాలన్నారు. ఎ న్ని ఇబ్బందులు ఉన్నా, ఆ దరణ లేకపోయిన జానపద కళాకారులు కళలను ఇప్పటికి ముందుకు తీసుకెళ్తుం డడం గొప్ప విషయమన్నా రు. 50 ఏళ్లు దాటిన కళాకారులందరు రూ.1500 పిం ఛన్ ఇస్తామని, ఇప్పటి వ రకు కామారెడ్డి లో 45 మంది కళాకారులను గుర్తించామని, మిగితావారుదరఖాస్తులు అందజేయాలన్నారు.

మంచి మనసున్న నిరుపేదలు..

ఆర్థికంగా కళాకారులు మంచి మనసున్న నిరుపేదలని జేసీ సత్తయ్య అన్నారు. జిల్లాస్థాయిలో కళాకారులను పోగు చేసి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జనాపద కళాకారుల సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు రెడ్డిరాజయ్యను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం టేక్రియాల్, బూర్గుల్, లింగాయిపల్లి, కుప్రియాల్ తదితర గ్రామాలకు చెందిన 30 మందికి పైగా కళాకారుల బృందాలు తమ కళాప్రదర్శనలు ఆట, పాటలతో అలరించారు. తమను ఆదుకోవాలని కలెక్టర్, జేసీలకు విన్నవించారు. డీటీడీఓ గంగాధర్, సాంఘిక సంక్షేమ అధికారి దేవిదాస్, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంచు లింగన్న, ప్రముఖ మెజీషియన్ మ నోహర్‌రావు పాల్గొన్నారు.





ఇదీ చేనేత లెక్క

రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్ట నష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్‌వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4% నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3% మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.





అర్జున్‌రెడ్డి
ప్రియా 70ఎంఎం(కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
ఫిదా
ప్రియాఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
దర్శన్ డీలక్స్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
వివేకం
శాంతి (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

సీపీఎస్‌ను రద్దు చేయాలి

మాచారెడ్డి: ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని జాక్టో ప్రతినిధి, ఇసాయిపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇసాయిపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయురాలు వసంతకు సామూహిక సెలవు పత్రాలను అందజేశారు. ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు సామూహిక సెలవు పత్రాలను ఆర్ఐ బావయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు సత్తయ్య, గ్రామాల వీఆర్వోలు ఉన్నారు.

దోమకొండ నుంచి..

దోమకొండ: పాత ఫించన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన తలపెట్టిన సాముహిక సెలవును మంజూరు చే యాలని కోరుతూ సోమవారం పంచాయితీ కార్యదర్శులు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. పంచాయితీ కార్యదర్శులు అదిత్యరెడ్డి, తిరుపతిరెడ్డి, నరేంద్రకుమార్, దుర్గాప్రసాద్, ఇంతియాజ్, శాంత బాయి, తదితరులు ఉన్నారు. వీరికి పంచాయితీ విస్తీర్ణాధికారి చంద్రశేఖర్, సూపరిండేంట్ యుగేందర్, జూనియర్ అసిస్టెంట్ నర్సింలు తదితరులు మద్దతు తెలిపారు.



హెచ్‌ఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో..

కామారెడ్డి అర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న నిర్వహించే ఖిలాఫత్ దినం సామూహిక ధర్నాకు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ మద్దతు ప్రకటిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు చిన్నారెడ్డి నాయకులు నరహరి, బాలకృష్ణ, విజయ్‌కుమార్‌లు తెలిపారు.

సెలవివ్వండి..

భిక్కనూరు: రాజంపేట మండలంలోని తలమడ్ల ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సోమవారం సెప్టెంబర్ 1ను సామూహిక సెలవు పెడుతున్నట్లు ప్రధానోపాధ్యాయుడు గడ్డం యాదగిరికి సెలవు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి విజయవర్ధన్, ప్రతినిధులు గిరి, కమలాకర్, ఎల్లయ్య, ఆనంద్, రాజేందర్, శ్రీను, స్వామి, శ్యామ్‌లు పాల్గొన్నారు.

గర్గుల్ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో..

కామారెడ్డి రూరల్: సెప్టెంబర్ 1న సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం గర్గుల్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం శారదకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామ్‌కుమార్, మల్లేష్, నారాయణరావు, పవన్ కుమార్‌శర్మ, రంగచారీ, రవికుమార్, అబిబ్‌హున్నిసా తదితరులు ఉన్నారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి



భిక్కనూరు: మండలంలోని బస్వాపూర్, భిక్కనూరు మండల కేంద్రాల్లో మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ పర్యటనను వి జయవంతం చేయాలని భిక్కనూరు ఎంపీపీ తొగరి సుదర్శన్ కోరారు. సోమవారం మాట్లాడారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాజయ్య, మాజీ ఎంపీపీ రాణి, సర్పంచ్ శ్రీశైలం, నాయకులు మురళి, సిద్ధాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు కామారెడ్డి మండల పరిషత్ నూతన భవనం ప్రారంభం

కామారెడ్డి రూరల్: జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవనాన్ని ఈనెల 29న మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపీపీ లద్దూరి మంగమ్మ తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రూ. కోటితో అన్ని హంగుళాలతో చేపట్టిన భవనం కామారెడ్డి జిల్లాలోనే మోడల్ భవనంగా నిలుస్తుందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి మండలంలోని టీఆర్‌ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు హాజరు కావాలని ఆమె కోరారు.

సెర్ప్ సిబ్బంది వినూత్న నిరసన



అర్ధనగ్నంగా మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

కామారెడ్డి రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా అర్ధనగ్నంగా మోకాళ్లపై నిలబడి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, అనిల, రాధిక, లత, రాజేందర్, సాయిలు, లక్ష్మణ్, రమేష్, యశ్వంత్, నరేష్, స్వాతి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలు ప్రజలకు సేవచేయాలి

భిక్కనూరు: ప్రతి కార్యకర్త ప్రజలకు సేవకునిగా పనిచేసి పార్టీకి పేరు తీసుకురావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఇట్టం సిద్ధిరాములు అన్నారు. సోమవారం మండలంలోని జంగంపల్లిలో శక్తి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు సింగం శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పుల్లూరి నర్సింలు, గ్రామశాఖ అధ్యక్షులు బాల్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, తదితరులున్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల సబార్డినేట్ మృతి

దోమకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ ఎం.పాల్రాజ్(49) సోమవారం అనారోగ్య కారణాలతో మృతిచెందిగా ఉద్యోగులు సంతాపం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి, వసంత్, శేషారావ్, రాజు, అరుణ, తదితరులు మౌనం పాటించారు.

మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేయాలి

కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండలం రామేశ్వర్‌పల్లి గ్రామానికి మత్స్య సహకార సంఘం ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన మత్స్య కారులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ సత్యనారాయణకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మత్స్య కారులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ప్రజావాణి ఫిర్యాదుకు స్పందన

కామారెడ్డి అర్బన్: సోమవారం ప్రజావాణిలో ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేసిన వెంటనే బాధితులకు సైకిల్‌ను అందించారు. సదాశివనగర్ మండలంలో కుప్రియాల్ గ్రామానికి చెందిన మల్లీశ్వరి అనే దివ్యాంగురాలు జనహిత సమీకృత ఫిర్యాదుల కేంద్రంలో మూడు చక్రాల సైకిల్ కోసం దరఖాస్తు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ అధికారులు వెంటనే రూ.6 వేల సైకిల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జేసీ సురభి సత్తయ్య, ఐసీడీఎస్ అధికారిణి రాధమ్మ, అధికారులు గణేశ్ పాల్గొన్నారు.

ఐదు ఫిర్యాదులు

భిక్కనూరు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు వచ్చాయి. కంప్యూటర్ పహణీలు వెంటనే అందించాలని ముగ్గురు పేరుమార్పిడి చేయాలని మరో ఇద్దరు రైతులు తహసిల్దార్ సుధాకర్‌రెడ్డికి కోరుతూ దరఖాస్తులను అందజేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరూ నివసించవద్దని తహసీల్దార్ సుధాకర్‌రెడ్డి సూచించారు.



మూడు చక్రాల సైకిల్‌ను అందజేస్తున్న జేసీ

తహసీల్ ఎదుట బీజేపీ ధర్నా

దోమకొండ: బీబీపేట మండల కేంద్రంలో సోమవారం బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించారు. గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఆంక్షల పేరుతో వివిధ రకాలుగా ఇబ్బందులుకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు దుంప నర్సింలు ఆరోపించారు. దీనిని వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వినాయక మండపాల వద్ద వివిధ రకాల ఫైన్లు, చలాన్‌లు అంటూ రశీదులతో నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. బీజేవైఎం మండల అధ్య క్షుడు రంజిత్‌గౌడ్, సాయినాథ్, లింగం, మల్లేషం, అరుణ్ ఉన్నారు.



ధర్నా చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

ఇంటర్వ్యూ

గంగాధర్
గిరిజన సంక్షేమశాఖ అధికారి
అంశం : సౌకర్యాల కల్పన



కామారెడ్డి క్రైం:

- జిల్లాలో ఎన్ని గిరిజన సంక్షేమ వసతి గృహాలు, విద్యార్థులు ఉన్నారు ?
- జిల్లాలో 7 పాఠశాలస్థాయి వసతి గృహాలు ఉన్నాయి. నాలుగు కళాశాల హాస్టళ్లు ఉన్నాయి. వీటి పరిధిలో 1502 మంది విద్యార్థులకు వసతులు కల్పించబడుతోంది.
- గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందుతున్నాయా?
- ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 5 నుంచి 10వ తరగతి గిరిజన పిల్లలకు రాజీవ్ విద్యా జీవన పథకం కింద ఉపకార వేతనాలు అందుతున్నాయి. అలాగే మెటిరియల్, విహారయాత్ర డబ్బులు చెల్లించడం జరుగుతుంది.
- గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు ఎలాంటి ప్రొత్సహాకాలు ఉన్నాయి ?
- అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద ఇప్పటి వరకు ముగ్గురు పిల్లలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేశాం. ఇంటర్ నుంచి ఉన్నత చ దువుకునే జిల్లాలోని 3వేల మంది విద్యార్థులకు ఏటా రూ.40 లక్షల వరకు ప్రోత్సాహకంగా ఉపకార వేతనాలు అందుతున్నాయి.
- ఎంబీబీఎస్ చదివే గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సౌకర్యాలు, ప్రోత్సాహకాలు ఉన్నాయి?
- ఎంబీబీఎస్ చదివే గిరిజన విద్యార్థులకు ఏడాదికి రూ.2.50 లక్షల చొప్పున ఉపకార వేతనం రూపంలో ప్రభుత్వమే చెల్లిస్తుంది. మన జిల్లాలో 12 మంది లబ్ధిదారులున్నారు.

సాక్షి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017
Portal Updates:
www.sakshieducation.com
→ 264 Assistant & Assistant Manager Posts at LIC HFL
→ IBPS RRBs Officers & Assistants Online Practice Tests
→ OU: BE (CBCS) II Sem. (Main) & I Sem. (Supply) Results
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'దయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?
1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.



Real Numbers

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as $x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$.

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140$.

మంగళవారం । ఆగస్టు । 29 । 2017 సాక్షి

How many persons live between..



Y. Arunveera Kumar

Subject Expert

IACE, Nellore



BANK POs, Clerks *Special* Reasoning

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
   a) Five b) Four c) Two
   d) None e) Three
2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
   a) T b) R c) S
   d) Q e) None of these
3. Which of the following location P wants to see?
   a) Akshardham
   b) Kapaleeshwarar temple
   c) Konark Sun temple
   d) Trimbakeshwar temple
   e) None of these
4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
   a) Trimbakeshwar temple
   b) June c) U d) T
   e) Shiridi temple
5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
   a) August b) February
   c) July d) September
   e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
   1: No L is B. No B is a C. Some C are P.
   2: All L are B. All B are C. No C is P.
   3: All L are B. No B is a C. Some C are P.
   4: All L are B. No B is a C. No C is P.
   5: All L are B. All B are C. Some C are P.
   Conclusions:
   I: No L is a C II: Some P is C.
   a) Only Statements 1 and statement 2
   b) Only Statement 2
   c) Only Statement 3
   d) Only Statement 4
   e) Only Statement 5
7. ***Statements:***
   1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
   2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
   3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
   4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
   5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
   Conclusions:
   I: Some Viruses are Debug is a possibility.
   II: Some Bugs are not Computers
   a) Only Statements 1 and statement 2
   b) Only Statements 2 and statement 3
   c) Only Statements 3 and statement 5
   d) Only Statements 4 and statement 5
   e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
   I: Some T is R. II: Some U is P.
   Statements:
   a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
   b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
   c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
   d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
   e) None of these.
9. ***Conclusions:***
   All F are G. Some C is Q
   Statements:
   a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
   b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
   c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
   d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
   e) None of these.
10. ***Conclusions:***
    I: Some B is E. II: No E is F.
    Statements:
    a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
    b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
    c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
    d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
    e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
    a) Floor 7 b) Floor 6 c) Floor 3
    d) Floor 2 e) Floor 1
12. Who among the following is the chef?
    a) D b) B c) A
    d) C e) H
13. How many persons live between H and the Lawyer?
    a) One b) Two c) Three
    d) Four e) More than four
14. Who among the following lives just above the doctor?
    a) Teacher b) Manager
    c) Chef d) Engineer
    e) Nobody, he lives on the top floor
15. What is the profession of the person who lives on floor 6?
    a) Engineer b) Manager
    c) Businessman
    d) Lawyer e) Chef

Key with Solutions

(1-5)


Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple

1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;

From statement 3,




7) c;


From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్యైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

తెలుసా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



తెగిన కల్వర్టు

- ప్రమాదకరంగా వెళ్తున్న చిన్న పోతంగల్ విద్యార్థులు


వరదనీటిలో వెళ్తున్న విద్యార్థులు

గాంధారి(ఎల్లారెడ్డి): వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు, ఒర్రెలు నిండుగా పారుతున్నాయి. వరద ఉధృతికి చిన్న రోడ్ల కల్వర్టులు తెగిపోతున్నాయి. గ్రామ పంచాయతీ కేంద్రం పెద్ద పోతంగల్, పంచాయతీ పరిధిలోని చిన్న పోతంగల్ గ్రామాల మధ్య రోడ్డు పెద్దపోతంగల్ సమీపంలో పోలేరమ్మ గుడివద్ద కల్వర్టు తెగిపోయింది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిన్న పోతంగల్ విద్యార్థులు పె ద్ద పోతంగల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతారు. కల్వర్టు తెగిపోవడంతో విధిలేక విద్యార్థులు కాలువ దాటి వెళ్తున్నారు.

నేటి నుంచి ఎస్‌జీఎఫ్ క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు

సాక్షి ఎఫెక్ట్..


సమావేశంలో మాట్లాడుతున్న పీడీ నర్సింహారెడ్డి

దోమకొండ: 'ఖేల్‌కు ఊతమేది..?' శీర్షికన సాక్షిలో ఈనెల 23వ తేదీన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి సంజీవ్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, పీఈటీలు ఈ నెల 29వ తేదీనుంచి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్ పేఢరేషన్) క్రీడలను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29వ తేదీన 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుపందెంతో పాటు లాంగ్‌జంప్, హైజంప్, డిస్కస్‌త్రో, షాట్‌పుట్ క్రీడలు ఉంటాయని ఎంఈవో సంజీవ్‌రెడ్డి తెలిపారు. ఈనెల 30వ తేదీన ఉమ్మడి జిల్లాలకు సంబంధించి అర్చరీ పోటీలు దోమకొండలోని గడీకోటలో నిర్వహిస్తామన్నారు. జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సెప్టెంబర్ 8వ తేదీన బాన్సువాడలో, జోనల్‌స్థాయి వాలీబాల్ క్రీడలను భిక్కనూరు మండలం కాచాపూర్‌లో సెప్టెంబర్ 4వ తేదీన అండర్ -14, అండర్-17 నిర్వహిస్తారని వివరించారు. జోనల్ స్థాయి కబడ్డీ, ఖోఖో, పోటీలను దోమకొండలోని సంఘమేశ్వర్‌లో నిర్వహిస్తామన్నారు.

'సాగర్' ఆయకట్టుకు పూర్వవైభవం

- 'ఇందూరు' ఇక అన్నపూర్ణవుతుంది
- మళ్లింపు జలాలతో నీటి పరవళ్లు
- మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నిజాంసాగర్ (జుక్కల్):

ఉత్తర తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా గోదావరి జలాలు నిజాంసాగర్ ప్రాజెక్టులోకి తీసుకొస్తున్నారని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎత్తిపోతల పనులకు ప్రజలు, రైతులు ఏకాభిప్రాయంగా మద్దతు తెలుపుతున్నారన్నారు. సోమవారం నిజాంసాగర్ మండలం సింగితం


సింగితం రిజర్వాయర్ నీటిని పరిశీలిస్తున్న మంత్రి పోచారం

రిజర్వాయర్ వరదగేట్ల ప్రధాన కాలువకు విడుదల అవుతున్న, మళ్లింపు జలాలను ఆయన పరిశీలించారు. కాళేశ్వరంతో గోదావరి జలాలు చేరితే నిజాంసాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు సాగునీరందుతుందన్నారు. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలు తప్ప, మిగితా చిన్ననీటి వనరులు, చెరువులు, కుంటలు వరదనీటితో అలుగులు పారుతున్నాయన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు మొదటి ఆయకట్టు ప్రాంత అవసరాల కోసం నిర్మించిన సింగితం, కళ్యాణి ప్రాజెక్టులు జళకళను సంతరించుకోవడంతో ఆయకట్టుకు భరోసా నిచ్చాయన్నారు. సింగితం రిజర్వాయర్ ద్వారా విడుదల అవుతున్న నీరు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తుందన్నారు. మళ్లింపు పథకాల ద్వారా విడుదల చేస్తున్న నీటిని వృథా చేయకుండా ఆయకట్టు ప్రాంతానికి, చెరువులు, కుంటలను నీటినితో నింపుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు అధికారులున్నారు.

అలుగెల్లిన 'పోచారం'

జలకళ


నిండుకుండలా ఉన్న పోచారంప్రాజెక్టు


ప్రాజెక్టు అలుగుపై నుండి కిందకు జాలువారుతున్న నీరు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల వరప్రదాయినిగా పేరొందిన పోచారం ప్రాజెక్టు నీరు ఆదివారం అర్ధరాత్రి నుండి అలుగుపై నుండి కిందకు జాలువారుతోంది. ప్రాజెక్టు ఎగువప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టునీరు స్వల్పంగా అలుగుపై నుండి కిం దకు జాలువారుతుంది. ప్రస్తుతం ప్రా జెక్టులోకి లింగంపేట పెద్దవాగు ద్వారా 539క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుండగా ప్రధానకాలువ ద్వారా 277క్యూసెక్కులు, అలుగుపై నుండి కిందకు ప్రవహిస్తూ 262క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెళ్తుందని ఇరిగేషన్ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఓవరాల్ చాంపియన్‌గా కరీంనగర్

- రీజినల్ మీట్‌లో టాప్
- అన్నివిభాగాల్లో రాణించిన విద్యార్థులు
- ముగిసిన రీజినల్ ఖోఖో టోర్నీ

ఖేల్


ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న నవోదయ విద్యార్థులు

నిజాంసాగర్(జుక్కల్): కేంద్రియ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన రీజినల్ స్థాయి ఖోఖో మీట్‌లో కరీనంగర్ క్లస్లర్ వి ద్యార్థులు అన్ని విభాగాల్లో రాణించి నంబర్ వ న్ స్థానంలో నిలిచారు. నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల నుంచి జరిగిన రీజనల్ ఖోఖో మీట్ సోమవారం సాయంత్రానికి ముగిసింది. మూడు రోజుల పా టు అండర్-14, అండర్-17, అండర్-19 వి భాగాల్లో నవోదయ విద్యార్థులకు ఖోఖో పోటీ లు నిర్వహించారు. నవోదయ విద్యాలయంలో నిర్వహించిన ఖోఖో క్రీడలు హోరాహోరిగా సా గాయి. ఆయా క్లస్టర్ల నుంచి వచ్చిన క్రీడాకారు లు పోటాపోటీగా పోటీల్లో తలపడ్డారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బాన్సువాడ ఆర్డీవో రాజేశ్వర్, నవోదయ ప్రిన్సిపాల్ శేఖర్‌బాబు ఆధ్వర్యంలో జ్ఞాపికలను అందజేశారు.

పాల్గొన్న జట్లు ఇవే..

నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయనందు జరుగుతున్న రీజినల్‌స్థాయి ఖోఖో మీట్ పోటీలకు పలు క్లస్టర్ల నుంచి క్రీడాకారులు తరలివచ్చారు. కర్నూల్, కరీంనగర్, శ్రీకాకుళం, శీమొగ, బీజాపూర్, మాండ్య క్లస్టర్ల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. అండర్ -14, అండర్-17, అండర్-19 విభాగాల్లో బాల,బాలికలు ఖోఖోలో పాల్గొన్నారు.

కష్టపడి సాధించిన కరీంనగర్ క్రీడాకారులు

కరీంనగర్ క్లస్టర్ క్రీడాకారులు అండర్-14 బాలురు(విన్నర్), అండర్-14 బాలికలు (విన్నర్), అండర్-17 బాలికలు (రన్నర్), అండర్-19 బాలికలు (రన్నర్)గా నిలిచారు. అన్నివిభాగాల్లో విద్యార్థులు రాణించడంతో ఓరాల్ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు.

రెండో స్థానంలో బీజాపూర్

కరీంనగర్ క్లస్టర్ తర్వాతా బీజాపూర్ క్లస్టర్ క్రీడాకారులు ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చారు. అండర్-17 బాలికలు (విన్నర్), అండర్-19 బాలురు (విన్నర్)గా నిలిచారు.





పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని బాలికల వసతి గృహం ఎదుట మురుగు, వర్షపు నీరు నిలిచిపోతోంది. దీంతో ఇబ్బందులు స్థానికులు పడుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862 9705346578

గణపయ్యకు విశేష పూజలు



వాడవాడలా కొలువుదీరిన బొజ్జ గణపయ్య పూజలు అందుకుంటున్నాడు. మండపాల వద్ద అన్నదానాలు కొనసాగుతున్నాయి.



బీర్కూరులో పూజలు చేస్తున్న మహిళలు



మద్నూరులో పూజలందుకుంటున్న లంబోదరుడు

టీఈఈయూతోనే సమస్యల పరిష్కారం

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ):

విద్యుత్ శాఖ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ (1104) యూనియన్ టవర్ గుర్తుకు ఓటేయాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రఘునందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సోమవారం బాన్సువాడకు వచ్చారు. ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన అనంతరం కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. వచ్చే నెల 8న ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. వరంగల్ రీజియన్ పరిధిలో 17 వేల ఓట్లు ఉంటాయని, బాన్సువాడ డివిజన్‌లో 162 ఓట్లు ఉంటాయని చెప్పారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, అన్ని విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, పొరుగు సేవల సిబ్బంది క్రమద్ధీకరణ, 2018 నూతన వేతనాల సాధనతో పాటు, ఒకే సంస్థలో పని చేసే ఉద్యోగులందరికీ ఒకే మాస్టర్ స్కేల్ వర్తింజేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకు ముందు బాన్సువాడలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి, డివిజన్ అధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి లింగం, ఉద్యోగులు గంగాధర్, రమష్, బల్‌రాంగౌడ్, గోపాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఎంప్లాయీస్ నాయకులు

ప్రజావాణికి ఏకైక ఫిర్యాదు



ప్రజావాణిలో ఫిర్యాదు స్వీకరిస్తున్న తహసీల్దార్

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): బాన్సువాడ తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒకే ఒక్క ఫిర్యాదు అందింది. తమ ఇంటి వద్ద గోడ అరసందుపై వివాదం నడుస్తోందని, దీనిపై జోక్యం చేసుకుని సమస్యను పరిష్కారించాలని పట్టణానికి చెందిన మారుతి తహసీల్దార్‌కు విన్నవించారు. స్పందించిన తహసీల్దార్ గోపి.. సమస్య పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్యదర్శికి సిఫారసు చేస్తామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి ఐసీడీఎస్, ఐకేపీ అధికారులు తప్ప మిగతా అధికారులేవరు హాజరు కాకపోవడం గమనార్హం.

న్యూస్ బాక్స్

ఘనంగా అన్నబావు సాటే జయంతి



అన్నబావు సాటే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దళిత నేతలు

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): దళిత బహుజన నేత అన్నబావు సాటే జయంతిని సోమవారం మండలంలోని దేశాయిపేట్‌లో ఘనంగా నిర్వహించారు. అన్నబాహు సాటే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళిత సంఘం నేత ప్రశాంతకుమార్ ఈ సందర్భంగా కోరారు. మాజీ ఎంపీపీ భూనేకర్ ప్రకాశ్, దళిత సంఘం నాయకులు మురగళ్ల సాయిలు, రాములు, పీరయ్య, గ్రామ పెద్దలు శ్రావణ్‌కుమార్, సంగమేశ్వర్, హన్మండ్లు, విఠల్, సాయిలు, గంగారం, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఆటోడ్రైవర్ల చేయూత



బ్యాండు అందజేస్తున్న ఆటోడ్రైవర్లు

బీర్కూర్: మండలంలోని బరంగెడ్గి గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్లు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు సోమవారం మార్చ్ ఫాస్ట్ బ్యాండ్ సెట్‌ను అందజేశారు. తాము చదివిన పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో ఈ సాయం చేసినట్లు వారు తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

విద్యుదాఘాతంతో గేదె మృతి

బిచ్కుంద (జుక్కల్): విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన ఘటన బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. విద్యుత్ స్తంభానికి కరెంట్ సరఫరా కావడంతో, పోతుల అశోక్‌కు చెందిన గేదె మృతి చెందింది. సుమారు రూ.40 వేల విలువైన గేదెను కోల్పోవడంతో రైతు అశోక్ ఆవేదనకు గురయ్యాడు.

బాన్సువాడలో 'దయగల గోడ'

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): బాన్సువాడ ఆర్యసమాజ్ మందిరం ప్రహరి గోడ వద్ద ఏర్పాటు చేసిన 'దయ గల గోడ'కు మంచి స్పందన లభిస్తోంది. బాన్సువాడ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ 'గోడ' వద్ద స్థానికులు తమకు పనికి రాని వస్తువులను తీసుకొచ్చి వదులుతున్నారు. పనికి వచ్చే వస్తువులను కూడా తీసుకుపోవాలని మరో వైపు రాశారు. తమకు పనికి రాని వస్తువులను వదిలి, పనికి వచ్చే వస్తువులను తీసుకెళ్లాలని, పేదలకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని, ఇంట్లో చెత్త కూడా తగ్గించుకోవచ్చని గోడపై రాశారు. పాత పుస్తకాలు, చెప్పులు, షర్టులు, ప్యాంట్లు తీసుకొచ్చి ఇక్కడ పెట్టాలని సూచించారు. దీనిపై స్థానికుల నుంచి స్పందన లభిస్తోంది. పలువురు తమ ఇంట్లోని పాత దుస్తులు, చెప్పులు, పుస్తకాలను ఇక్కడకు తీసుకొస్తున్నారు. అవసరమైన వారు వాటిని తీసుకెళ్తున్నారు. ఇటలీలో తొలుత ఈ మానవత్వపు గోడ ఏర్పాటు చేశారని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ నరేశ్ తెలిపారు.



బాన్సువాడలో ఏర్పాటు చేసిన దయగల గోడ

లోకల్ వాయిస్

బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలి



పిట్లం: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో మరుగుదోడ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అలాగే, బస్టాప్‌లో తాగు నీటి సౌకర్యం కూడా లేదు. సంబంధిత ఆధికారులు బస్టాండ్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలి.

– సాయికుమార్, పిట్లం

హలో సాక్షి..
నిజాంసాగర్ : 97053 46578,
జుక్కల్ : 94924 77702,
బిచ్కుంద : 97053 46574
మద్నూర్ : 97053 46572,
పిట్లం : 9912740786

వెండితెర



బాన్సువాడ

ఫిదా : మహేశ్వరి (బాన్సువాడ)
జయ జానకి నాయక: వెంకటేశ్వర 11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్

ఫిదా : పరమేశ్వరి (బిచ్కుంద),
ఫిదా : వెంకటేశ్వర(పిట్లం) 11.15, 2.15, 6.15, 9.15



ప్రజావాణికి అధికారులు కరువు

పిట్లం(జుక్కల్): తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మూడు శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు రాలేదు. ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని స్థానికులు పేర్కొంటున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయండి

మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): పట్టణంలో డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. డ్రైనేజీ పనులు పూర్తి చేసి, సిసి రోడ్డు పనులను ప్రారంభించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్లపై నిలిచి ఉన్న మురికి నీరును తొలగించాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఆర్డీవో రాజేశ్వర్, టీఆర్ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, ఎజాస్, అంజిరెడ్డి, గంగాధర్, నార్ల సురేశ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.



డ్రెయినేజీ పనులను పరిశీలిస్తున్న మంత్రి పోచారం

డ్రెయినేజీలు నిర్మించాలి

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): పట్టణంలోని ప్రధాన రహదారిపై మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆర్డీవో రాజేశ్వర్ స్పష్టం చేశారు. సోమవారం టీచర్స్ కాలనీలో ఉన్న ఎల్లయ్య చెరువు దిగువ భాగాన్ని ఆయన పరిశీలించారు. ప్రధాన రహదారిపై మురికి నీరు నిల్వ ఉండకుండా డ్రెయినేజీ నిర్మించాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ గోపి, ఆర్‌అండ్‌బీ ఏఈ ప్రియాంక, జీపీ సెక్రటరీ రమేశ్, నేతలు ఎజాస్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, పోత్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ టీకాలు



కొత్తాబాది పాఠశాలలో వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ): తట్టు, రూబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిర్మలాపూర్ సర్పంచి సాయిలు కోరారు. మండలంలోని కొత్తాబాది ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఎంఆర్ టీకాలు ఇచ్చారు. మండల వైద్య అధికారుల పరివేక్షణలో ఆరోగ్య కార్యకర్తలు ఎంఆర్ టీకాలు వేశారు. హెచ్‌ఎం ప్రతాప్‌సింగ్, నాయకులు రమేశ్‌రెడ్డి, మల్లారెడ్డి, నారాగౌడ్, టీచర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో మోస్తరు వర్షం



మహమ్మద్‌నగర్‌లో కురుస్తున్న వర్షం

నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంతో పాటు మహమ్మద్‌నగర్ పరిసర గ్రామాల్లో సోమవారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో చెరువులు, కుంటలు మత్తడి దూకుతున్నాయి.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ ఎంపీపీ నర్సాగౌడ్

పిట్లం(జుక్కల్): నిరక్షరాస్యులను పూర్తి స్థాయిలో అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ సాక్షరభారతి గ్రామ కో–ఆర్డినేటర్లకు సూచించారు. ఆయన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సాక్షర భారతి నెలవారి సమావేశంలో మాట్లాడారు. మండల స్థాయి అధికారులు, పాలకుల ఫోన్ నెంబర్లు కేంద్రాలలో ప్రదర్శించాలని సూచించారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఎంపీడీవో పర్బన్న, సాక్షర భారతి ఎంసీవో రవిగౌడ్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ సమావేశానికి తరలిరావాలి

పిట్లం(జుక్కల్):

మండల కేంద్రంలోని రాజరాజేశ్వర గార్డెన్‌లో మంగళవారం నిర్వహించనున్న జుక్కల్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి తరలిరావాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూమి సమగ్ర సర్వేపై పార్టీ కార్యకర్తలు రైతులతో చర్చించాలని, ఎకరానికి రూ.4 వేల చొప్పున ప్రభుత్వం పెట్టుబడి సాయం చేస్తుందని వివరించాలని చెప్పారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, జెడ్పీటీసీ సభ్యుడు ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్‌రాంరెడ్డి

ఖిలాఫత్ దివస్‌కు జీపీ సిబ్బంది మద్దతు

బీర్కూర్:

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ ఒకటిన నిర్వహించే ఖిలాఫత్ దివస్‌కు మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది మద్దతు తెలిపారు. సోమవారం వారు బీర్కూర్ ఎంపీడీవో భరత్‌కుమార్‌కు సామూహిక సెలవు పత్రాలను అందించారు. ఖిలాఫత్ దివస్‌ను విజయవంతం చేస్తామని వారు తెలిపారు. సీపీఎస్‌తో 2004 తర్వాత ఉద్యోగాలకు ఎంపికైన వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.



బీర్కూర్ ఎంపీడీవోకు సామూహిక సెలవు పత్రాలు అందిస్తున్న ఉద్యోగులు

ఇంటర్వ్యూ

లావణ్య
ఏఈవో, పిట్లం



అంశం : వరిలో సస్యరక్షణ

పిట్లం(జుక్కల్):

- వరిలో అధిక దిగుబడి రావాలంటే రైతులు ఎలాంటి జాగ్రతలు పాటించాలి
- రైతులు నాట్లు వేసే క్రమం నుంచి, జాగ్రత్తలు తీసుకోవాలి. సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.
- వరి నాటు వేసే సమయంలో ఎకరానికి ఎంత మోతాదులో ఎరువులు వాడాలి.
- ఎకరం పొలంలో 50 కిలోల డీఏపీ, 25 కిలోల పొటాష్, 50 కిలోల యురియా కలిపి చల్లాలి. రెండో దఫాలో 50 కిలోల యూరియా, మూడో దఫాలో 50 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ కలిపి చల్లుకోవాలి. ఇలా చేస్తే పంట దిగుబడి అధికంగా వస్తుంది.
- ఎరువులు అధికంగా వాడితే కలిగే దుష్పరిణామాలు
- వరి పంటకు 2వ దశలో కాంప్లెక్స్ ఎరువులు వాడరాదు. అధికంగా ఎరువులు వాడితే జింక్ లోపంతో దిగుబడి రాదు.
- వరి పంటకు మొగిపురుగు ఆశిస్తే ఎలాంటి మందులు వాడాలి.
- మొగిపురుగు ఆశిస్తే నారు ఎదగదు. రంగు మారుతుంది. నివారణకు ఎకరానికి 250 మి.లీ. క్లోరోఫైరిఫాస్ లేదా కొరాజిన్ 60 మి.లీ. నీటిలో కలిపి స్ప్రే చేయాలి.
- మండలంలో ఎన్ని ఎకరాలలో వరి సాగు చేశారు.
- మొత్తం 700 ఎకరాలలో వరి పంట వేశారు.



వినాయకుడికి పూజలు


ధర్మారావ్‌పేట్‌లో పూజలు నిర్వహిస్తున్న యువకులు

సదాశివనగర్: మండల కేంద్రంతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డి, కుప్రియాల్, ధర్మారావ్‌పేట్, తిర్మన్‌పల్లి, పద్మాజివాడి, మర్కల్, తదితర గ్రామాల్లో నెలకొల్పిన గణేశ్ మండపాల వద్ద నిత్య పూజలు కొనసాగుతున్నాయి. గణేశ్ మండపాల నిర్వహకులు రాత్రి వేళలో దాండియా, భజనలు నిర్వహిస్తున్నారు. సదాశివనగర్‌లో ఈతరం యూత్ గణేశ్ మండపం వద్ద అన్నదానం చేశారు. అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో గణేశ్ శోభాయాత్ర నిర్వహించారు. గణేశ్ లడ్డూ వేలం నిర్వహించారు. ఫ్యాక్టరీకి చెందిన కార్మికుడు రూ.3వేలకు లడ్డూను దక్కించుకున్నాడు.

గాంధారి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వినాయక నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. యువకులు, పిల్లలు గణేష్ మండళ్లు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు.

మండపాల వద్ద అన్నదానం

లింగంపేట: మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం, తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదానం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. హనుమాన్ మందిరంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం చేశారు. అనంతరం సాయంత్రం భజన నిర్వహించారు.


గాంధారిలో పూజలు చేస్తున్న చిన్నారులు


లింగంపేట: హనుమాన్ మందిరంలో అన్నదానం..


పద్మాజివాడిలో..


సదాశివనగర్‌లో ఈతరం యూత్ క్లబ్ వద్ద..



తాడ్వాయి: మండల కేంద్రంలోని బీసీ కాలోనిలో ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు ఎన్నో సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి స్తంభాలను సరి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'సాక్షర భారత్ కేంద్రాలపై నిర్లక్ష్యం వద్దు'

తాడ్వాయి: నిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన సాక్షర భారత్ కేంద్రాలను నిర్లక్ష్యం చేయొద్దని ఎంపీడీవో లక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సమావేశాన్ని నిర్వహించారు. పింఛన్ లబ్ధిదారులు, ఉపాధిహామీ కూలీలతో పాటు ప్రభుత్వ పథకాలు పొందే ప్రతి ఒక్కరి ఆధార్ నంబర్లు అనుసంధానం చేయాలన్నారు. గ్రామంలో పర్యటించి నిరక్షరాస్యులను గుర్తించి కేంద్రాలకు వచ్చేలా కృషి చేయాలన్నారు. సెప్టెంబరు 8న జరిగే అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకుల సహకారం తీసుకొన్ని గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు. మండల కోఆర్డినేటరు గణేష్, వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మి

చెరువులో చేపపిల్లలు వదిలిన ముదిరాజ్‌లు

గాంధారి: మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వాపూర్ గ్రామ శివారులోని రత్నంగి చెరువులో సోమవారం ఉప సర్పంచ్ సాయిరాం చేతుల మీదుగా చేపపిల్లలను వదిలారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చెరువుల్లో చేపపిల్లల పెంపకం కోసం గంగపుత్రులతో పాటు ముదిరాజ్‌లకు అవకాశం కల్పించిందని అన్నారు. చెరువుల్లో వదిలిన చేపపిల్లలను జాగ్రత్తగా కాపాడుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


చెరువులో చేపపిల్లలు వదులుతున్న ముదిరాజ్‌లు

లోకల్ వాయిస్

శభ్రమైన తాగు నీటిని సరఫరా చేయాలి



తాడ్వాయి: మండల కేంద్రంలోని ప్రజలకు శుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలి. 9, 10, 11 వార్డులకు ఓపెన్ బావి నుంచి చెత్త ఉన్న నీటిని సరఫరా చేస్తున్నారు. సీసీ రోడ్లు గుంతలమయంగా మారాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరువ తీసుకొని సమస్యలు పరిష్కరించాలి.

- తానయ్యోల లక్ష్మణ్‌రావు, తాడ్వాయి


పరిహారం చెల్లించాలి



అడవి పందులు దాడి చేసిన మొక్క జొన్న పంటను ధ్వంసం చేశాయి. తీవ్రంగా నష్టపోయాం. ఫారెస్టు అధికారులు చొరువ తీసుకొని ధ్వంసం అయిన పంటలను సర్వే చేసి నష్ట పరిహారం ఇప్పించాలి.

- వాంకోజి కృష్ణమూర్తి, రైతు తాడ్వాయి





ఎల్లారెడ్డి

లక్ష్మి టాకీస్:

నేనేరాజు నేనే మంత్రి

11.00, 2.00, 6.00, 9.00

1220 మంది పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సినేషన్

గాంధారి: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఎమ్మార్ వ్యాక్సినేషన్ చేసినట్లు మండల వైద్యాధికారి వీరేందర్ తెలిపారు. నేరల్, నేరల్ తండా, చద్మల్, చద్మల్ తండా, నాగ్లూర్, కాటెవాడి తండా, సోమారం తండా, అవుసుల కుంట తండా, గొల్లాడి తండా, బీర్మల్ తండాల్లో 1220 మంది పిల్లలకు వాక్సినేషన్ చేసినట్లు తెలిపారు.

ఆరోగ్య శ్రీ కార్డు అందజేత

లింగంపేట: మోతె గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితురాలికి సోమవారం కలెక్టర్ సత్యనారాయణ ఆరోగ్యశ్రీ కార్డు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన డిచ్‌పల్లి లక్ష్మవ్వ కొంత కాలంగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతోంది. నిరుపేద కావడంతో గ్రామ సర్పంచ్ బాల్‌రెడ్డి ప్రజావాణికి తీసుకెళ్లి ఆరోగ్యశ్రీ కార్డు ఇప్పించారు. వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ ద్వారా వర్తింపజేయనున్నట్లు సర్పంచి పేర్కొన్నారు.

వరి పంట పరిశీలన

లింగంపేట: కొర్పోల్ గ్రామ శివారులో సోమవారం ఏఈవో సంతోష్ వరి పంటలను పరిశీలించారు. వరి పంటకు సోకుతున్న ఉల్లికోడు, అగ్గితెగుళ్ల నివారణ కోసం పలు జాగ్రత్తలను, సూచనలను, సలహాలను ఇచ్చారు. వరి పంటకు రసాయన ఎరువులు అధికంగా వాడవద్దని సూచించారు. అధికారుల సూచన మేరకు ఎరువులు వేయాలన్నారు. ఏఈవో సాయిరమేశ్, రైతులు ఉన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

లింగంపేట: రెవెన్యూ సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ సూచించారు. సోమవారం తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీఆర్‌వోలు, వీఆర్ఏల సమావేశంలో మాట్లాడారు. రైతుల భూముల వివరాలు రికార్డుల్లో తప్పులు లేకుండా రాయాలన్నారు. అజాగ్రత్త వహిస్తే చర్యలు తప్పవన్నారు. 1బీ వెరిఫికేషన్, మ్యూటేషన్, పౌతిలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉప తహసీల్దార్ గంగాధర్, ఆర్ఐ గణేశ్ పాల్గొన్నారు.



కస్తూర్బా గాంధీ విద్యాలయం వద్ద నిలిచిన నీరు

లోతట్టు ప్రాంతాలు జలమయం

ఎల్లారెడ్డి: మండలంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వీక్లీ మార్కెట్ రోడ్డు నీటితో నిండిపోయింది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రాంగణం జలాశయంగా మారింది. పాఠశాల హాస్టల్‌లో ఉంటున్న 300 మంది విద్యార్థినులు భవనం నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. పాఠశాల ప్రహరీ నిర్మాణ సమయంలో మురుగునీటి పారుదల వ్యవస్థను సరిగ్గా నిర్మించకపోవడంతో నీరు నిలుస్తోందని విద్యార్థినులు అంటున్నారు. బస్టాండ్ కాలనీ, బీసీ కాలనీలలో వర్షపునీరు నిండిపోయి స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నది.

Zone Guide

నేడు వ్యాక్సినేషన్ చేసే గ్రామాలు..

గాంధారి : మండలంలో మంగళవారం దుర్గం గ్రామా పంచాయతీ పరిధిలోని జెమిని తండా, డప్పు తండా, కొత్తాబాది తండా, లొంక తండా, చిన్న గుజ్జుల్ తండా, పెద్ద గుజ్జుల్ తండా, బూర్గుల్ జీపీలోని బూర్గుల్, సోమ్లానాయక్ తండా, పంతులు నాయక్ తండా, కరక్ వాడి, బొప్పాజువాడి గ్రామాల్లో ఎమ్మార్ వ్యాక్సినేషన్ చేస్తామని మండల వైద్యాధికారి వీరేందర్ తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.

1న సామూహిక సెలవు

లింగంపేట: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు పేర్కొన్నారు. సెలవు మంజూరు చేయాలని సోమవారం తహసీల్దార్ మోతిసింగ్‌కు సామూహికంగా సెలవు పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ గణేష్, వీఆర్‌వోలు సత్యనారాయణ, సాయిలు, ధర్మయ్య, మోహన్, రమేశబాబు, అటెండర్లు పాల్గొన్నారు.



సెలవు పత్రాలు అందజేస్తున్న ఉద్యోగులు

పోస్టర్ల ఆవిష్కరణ

గాంధారి: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్న విషయం విధితమే. ప్రభుత్వం స్పందించక పోవడంతో సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెట్టాలని నిర్ణయించారు. మండల కేంద్రంలో సోమవారం ఉపాధ్యాయులు సామూహిక సెలవు పోస్టర్లను ఆవిష్కరించారు. పీఆర్టీయూ నాయకులు ప్రకాశ్, సహేందర్, పీఈటీ లక్ష్మణ్, సాయిలు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ ప్రారంభం

నాగిరెడ్డిపేట: ఆత్మకూర్‌లో సోమవారం బాలవికాస వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి, గ్రామానికి చెందిన కుంట రాఘవరెడ్డి తన సొంత ఖర్చులతో గ్రామంలో వాటర్‌ప్లాంట్ నిర్వాహణకు అవసరమైన గదిని నిర్మింపజేశారు. ఈ మేరకు బాలవికాస ప్రతినిధులు గ్రామంలో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. కుంట రాఘవరెడ్డి చేతులమీదుగా వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు అవసరమైన వాటర్ క్యాన్లను సైతం తాను పంపిణీ చేస్తానని చెప్పారు. బాలవికాస ప్రతినిధులు బాలమోహన్‌రెడ్డి, రాజశేఖర్, సర్పంచ్ కరుణమ్మ, ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఏఎంసి డైరెక్టర్ వసంత్‌రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.





చెక్కు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

చెక్కు అందజేత

సదాశివనగర్: మండల కేంద్రంలో సోమవారం ఓ బాధిత కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మాజీ సర్పంచ్ వరికెల కమలాకర్ రావ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సదాశివనగర్‌కు చెందిన మంగళి నర్సింలు ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. సీఎంఆర్‌ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోగా రూ.21,500 మంజూరయ్యాయి. ఆ చెక్కును వారు పంపిణీ చేశారు. టీఆర్ఎస్ నాయకులు బంజ శివకుమార్, పాపనొల్ల బీరయ్య, దేవారెడ్డి, సుభాష్ గౌడ్, జగ్గ శివకుమార్, మంగలి సాయిలు, నిలేశ్, తిరుపతి పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డుల పరిశీలన

లింగంపేట: నల్లమడుగు, పర్మళ్ల, బాణాపూర్ గ్రామాల్లో సోమవారం రైతు సమగ్ర సర్వేలో భాగంగా రెవెన్యూ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. రైతుల పట్టాపాసు బుక్కులోని భూముల వివరాలు, సర్వే నంబర్లు రికార్డుల్లో నమోదయ్యాయా, లేదా అని పరిశీలించారు. భూములు క్రయావిక్రయాలు చేసిన వారి పేర్లపై రెవెన్యూ రికార్డుల్లో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. ఆర్ఐ గణేష్, వీఆర్‌వోలు సునిత, సత్యనారాయణ, రమేష్‌బాబు, సాయిలు, సర్పంచులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సిబ్బంది

హాజరుకాని అధికారులకు మెమోలు జారీ

తాడ్వాయి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు అధికారులు హాజరు కాలేదు. తహసీల్దార్ బాసిత్ మాట్లాడుతూ హాజరు కాని అధికారులు ఎంపిడీవో లక్ష్మి, ఈవో పీఆర్‌డీ నారాయణ. ఏపీఎం రాజేందర్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల కోఆర్డినేటరు గణేష్, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ వినోద్, ట్రాన్స్‌కో ఏఈ మల్లేశ్‌కు మొమోలను పంపించడం జరిగిందన్నారు. వచ్చే సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అయినా అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని సూచించారు.

ఇంటర్వ్యూ

శ్రీకాంత్,
మండల వ్యవసాయాధికారి

అంశం : రైతులకు సౌకర్యాలు



తాడ్వాయి:

- తాడ్వాయి మండలంలో ఎన్ని గోదాంలు ఉన్నాయి? వాటిని వినియోగిస్తున్నారా లేదా?
- తాడ్వాయి మండలంలో ఐదు గోదాంలు ఉన్నాయి. అవి వాడకంలోనే ఉన్నాయి.
- అవి ఎక్కడ ఉన్నాయి? అందులో ఏమేమి ఉన్నాయి?
- తాడ్వాయి మండల కేంద్రంతో పాటు, ఎర్రపహాడ్ దేమికలాన్, కరడ్‌పల్లిలో గోదాంలు ఉన్నాయి. వాటిలో ప్రస్తుతం యూరియా ఎరువులు, 20–20 రకం ఎరువులు ఉన్నాయి.
- మండలంలో రైతులు ఏయే పంటలు సాగు చేస్తున్నారు? ఎన్నెన్ని ఎకరాలు వేశారు?
- తాడ్వాయి మండలంలో మొక్క జొన్న, పత్తి, సోయ, మినుము, పెసర, కంది, కూరగాయ పంటలు వేశారు. 6525 ఎకరాల మొక్కజొన్న, మూడు వేల ఎకరాల సోయ, 10 వేల ఎకరాలకు పైగా పత్తి, 30 ఎకరాల కంది, 15 ఎకరాల పెసర, 18 ఎకరాల మినుము పంటలను వేశారు.
- సోయ, పత్తి పంటలకు తెగుళ్లు సోకాయి. మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా?
- పంటభూమిలో తేమ అధికంగా ఉన్నట్లయితే చీడ పరుగులు చేరి పంటలకు రోగాలు వస్తున్నాయి. గ్రామాలలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించి రైతులు పంటలను కాపాడుకునేలా చూస్తున్నాం

మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి



రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారు ఉమ్మడి జిల్లా క్రీడాకారులు. జిల్లాలో క్రీడాకారులకు కొదువ లేదు. గ్రామీణ స్థాయి నుంచి ఎదిగి జాతీయ, అంతర్జాతీయంగా జిల్లా పేరును నిలబెడుతున్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని దేశవ్యాప్తంగా క్రీడా దినోత్సవంగా జరుపుకుంటారు. ధ్యానచంద్ 1905 ఆగస్టు 29న ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో జన్మించాడు. ఆయనకు చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తి ఉండేది. హాకీలో ధ్యాన్‌చంద్ భారత్‌కు చిరస్మరణీయ విజయాలనందించారు. ఒలింపిక్ గేమ్స్‌లో భారత్ తరపున ఆడి 1928, 1932, 1936 సంవత్సరాల్లో బంగారు పతకాలు సాధించారు. ప్రభుత్వం ధ్యాన్‌చంద్ సేవలు గుర్తించి ఆయన పుట్టిన రోజును జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించింది. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని క్రీడాకారుల గురించి ప్రత్యేక కథనం..

▪ క్రీడాకారుల ఖిల్లా.. ఉమ్మడి జిల్లా ▪ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ..

▪ ఆదర్శంగా నిలుస్తున్న క్రీడాకారులు ▪ నేడు జాతీయ క్రీడాదినోత్సవం

హాకీ తేజం.. యెండల సౌందర్య..



నిజామాబాద్‌స్పోర్ట్స్(నిజామాబాద్‌అర్బన్) : జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన యెండల సౌందర్య భారత హాకీ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. సౌందర్యకు చిన్ననాటి నుంచి క్రీడల్లో ఆసక్తి కనబర్చేది. చంద్రకళ, సాయిలులు సౌందర్య అమ్మానాన్నలు. నగరంలోని మాడ్రన్ స్కూల్‌లో చదివేటప్పుడు హాకీ కోచ్ మక్బుల్ ప్రత్యేకంగా సౌందర్యకు శిక్షణ ఇచ్చారు. సౌందర్య ఆర్థికంగా ఎలాంటి సహకారం లేకున్నా.. ఆటల్లో తనదైన శైలిలో రాణించింది. జిల్లా నుంచి మొట్టమొదటి క్రీడాకారిణిగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. ప్రపంచ హాకీలో భారత జట్టుకు వైస్‌కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది.

క్రికెట్ రాణి.. స్నేహామోరే..



జిల్లా నుంచి క్రికెట్‌లో రాణిస్తున్న స్నేహమోరే అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. కూతురిలో క్రికెట్‌పై ఆసక్తిని గుర్తించిన తండ్రి విజయ్ క్రికెట్‌లో మెలకువలపై శిక్షణ ఇప్పించాడు. ఎలప్పుడూ కూతురు వెంట ఉం టూ ప్రత్యేకంగా సాధన చేయించాడు. బాలురకు ధీటుగా స్నేహమోరే క్రికెట్‌లో తన షాట్‌లతో ఆకట్టుకుంది. ఇప్పటి వరకు జిల్లా నుంచి క్రికెట్‌లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. క్రికెట్ అంటేనే జిల్లాలో స్నేహామోరే పేరు గుర్తుకు తెచ్చేలా తన ఆటతీరును ప్రదర్శిస్తోంది.

బాక్సింగ్ క్వీన్ నిఖత్..



జిల్లాకేంద్రానికి చెందిన నిఖత్‌జరీన్ బాక్సింగ్‌లో అంతర్జాతీయ స్థాయిలో రాణించింది. కోచ్ శంశోద్దీన్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది అనతికాలంలోనే పతకాలు సాధించింది. నిఖత్ జరీన్‌కు బాక్సింగ్‌పై ఉన్న మక్కువను గుర్తించిన తండ్రి జమీల్‌అహ్మద్ కోచ్ శంశోద్దీన్ వద్ద శిక్షణ ఇప్పించారు. నగరంలోని నిర్మల హృదయ స్కూల్‌లో 10వ తరగతి, కాకతీయలో ఇంటర్ పూర్తిచేసిన నిఖత్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఏవీ కాలేజీలో డిగ్రీ చదువుతోంది. ఇప్పటివరకు అంతర్జాతీయ స్థాయి బాక్సింగ్‌లో పలుసార్లు పతకాలు సాధించింది. జిల్లా కీర్తిని చాటుతోంది.

ఫుట్‌బాల్‌లో సౌమ్య..



కోచ్ నాగరాజు ప్రోత్సాహంతో జిల్లాకు చెందిన గగులోత్ సౌమ్య అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్‌లో రాణిస్తోంది. సౌమ్యలో ప్రతిభ గుర్తించిన కోచ్ నాగరాజు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చాడు. దీంతో సౌమ్య ఫుట్‌బాల్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు కీర్తిప్రతిష్ఠలు తెచ్చింది. పతకాలు తీసుకరావడమే కాకుండా తాను ఏమిటో నిరూపించుకుంది. ఫుట్‌బాల్‌లో అంతర్జాతీయ స్థాయిలో ఎదగడం మామూలు విషయం కాదు. అతి చిన్నవయసులోనే (10వ తరగతిలోనే) ఆ ఘనత సాధించింది. ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న సౌమ్య మరింత మెరుగైన శిక్షణ పొందుతోంది.

వాలీబాల్‌లో రాణిస్తున్న అనిల్



కమ్మర్‌పల్లి(బాల్కొండ) : మండలకేంద్రానికి చెందిన పదోతరగతి విద్యార్థి పత్రి అనిల్ వాలీబాల్‌లో రాణిస్తున్నాడు. పాఠశాలల క్రీడా పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. 2014లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాడు. 2015లో హైదరాబాద్‌లో, 2016లో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్–14 బాలుర విభాగంలో రాష్ట్ర జట్టు తరపున ఆడి బెస్ట్ స్ట్రైకర్‌గా ఎంపికయ్యాడు. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఎంతో ఇష్టమంటున్న అనిల్ వాలీబాల్‌లో రాణించి స్పోర్ట్స్ కోటాలో పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తానంటున్నాడు. అలాగే టెన్నిస్ బాల్ క్రికెట్‌లో ప్యాట ప్రీతి రాణిస్తోంది. వివిధ టోర్నమెంట్‌లలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరుస్తోంది. ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న ప్రీతి బెస్ట్ ప్లేయర్‌గా గుర్తింపు పొందింది.

ఆటల్లో మేటి.. ప్రియాంక, సుప్రియ..

బాన్సువాడ టౌన్ (బాన్సువాడ) : నిరుపేద కుటుంబానికి చెందిన ప్రియాంక, సుప్రియలు జాతీయస్థాయి క్రికెట్‌లో ప్రతిభ చాటారు. మండలంలోని కొత్తాబాదికి చెందిన కిషన్–పంగిబాయి దంపతులకు కేతావత్ ప్రియాంక, సుప్రియలు ఇద్దరు కూతుళ్లు. కొత్తాబాది ఉన్నత పాఠశాలలో చదివిన ఈ అక్కాచెల్లెళ్లు రాష్ట్ర, జాతీయస్థాయి క్రికెట్‌లో ప్రతిభ కనబర్చారు. పీఈటీ సురేందర్ సహకారంతో జాతీయ స్థాయిలో రాణించారు. బెంగుళూర్‌లో జరిగిన హెచ్‌సీఏ అండర్–16, గుంటూర్‌లో జరిగిన హెచ్‌సీఏ అండర్–19లో, కేరళలో జరిగిన హెచ్‌సీఏ అండర్–18లో, జమ్‌షెడ్‌పూర్‌లో జరిగిన సీనియర్ టీ–20లో, కేరళలో జరిగిన అండర్–23లో వీరు ప్రతిభ కనబర్చారు.


ప్రియాంక


సుప్రియ

అర్చరీలో అక్కాచెల్లెళ్ల సత్తా

దోమకొండ (కామారెడ్డి) : బీడీ కార్మిక కుటుంబానికి చెందిన అక్కాచెల్లెల్లు జాతీయస్థాయి అర్చరీలో రాణిస్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించి పలువురి మన్ననలు పొందుతున్నారు. దోమకొండకు చెందిన బొంబొతుల రాజనర్సాగౌడ్, చంద్రకళ దంపతుల సంతానమైన నవ్యశ్రీ, అఖిలలు జాతీయ అర్చరీ పోటీల్లో రాణిస్తున్నారు.

జాతీయస్థాయిలో పలు పతకాలు

రాష్ట్ర జట్టు తరపున ఈ అక్కాచెల్లెళ్లు సత్తా చాటారు. ఇంటర్ పూర్తి చేసిన నవ్యశ్రీతోపాటు చెల్లెలు అఖిల కూడా హైదరాబాద్‌లోని సాయి స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికైంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో రాష్ట్రం తరపున పలు పతకాలు సాధించారు. హైదరాబాద్, వైజాగ్, విజయవాడ, వరంగల్ తదితర పట్టణాలతో పాటు జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహరాష్ట్ర, కేరళ రాష్ట్రాల్లో రాష్ట్ర జట్టు తరపున అర్చరీలో పతకాలు సాధించారు. నవ్యశ్రీ ఇప్పటివరకు 14పతకాలు సాధించగ, అఖిల 8 పతకాలు సొంతం చేసుకుంది. విజయవాడలో ఇటీవల జరిగిన అంతరాష్ట్ర పోటీల్లో గెలుపొందిన రాష్ట్ర జట్టులోని నలుగురిలో అఖిల కూడా ఉంది. జాతీయ స్థాయిలో రాణిస్తున్న నవ్యశ్రీ, అఖిలలను పలువురు ప్రముఖులు అభినందించారు. దోమకొండలోని గడీకోటలో కామినేని అనిల్‌కుమార్ ఏర్పాటు చేసిన అర్చరీ ఉచిత శిక్షణలో వీరు రాటుదేలారు.




సాధన చేస్తున్న నవ్యశ్రీ, పతకాలతో నవ్యశ్రీ, అఖిల

గ్రామీణ కుసుమాలు..


మలేషియాకు వెళ్తున్న నల్లవెల్లికి చెందిన క్రీడాకారులు

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్) : మండలంలోని నల్లవెల్లికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దిలీప్, రాజేశ్, అరవింద్‌లు త్రోబాల్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్నారు. 2016లో నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టులో వీరు సభ్యులుగా ఉన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వీరి జట్టు రెండోస్థానంలో నిలిచింది. ఢిల్లీలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా వీరు పాల్గొన్నారు. ఇటీవల హైదరాబాద్ విల్లా మేరీ స్కూల్లో జరిగిన సెలెక్షన్స్‌లో పాల్గొని మలేషియాలో జరిగే త్రోబాల్ ఏషియన్ చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు ఎంపికయ్యారు. మలేషియాలోని సియాలాన్‌లో నేడు, రేపు జరిగే పోటీల్లో పాల్గొనేందుకు వారు ఆదివారం రాత్రి బయలుదేరి వెళ్లారు. ఇదే గ్రామానికి చెందిన రుచిత, గణేష్‌లు కర్ణాటకలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళ్లారు. పీఈటీ సంతోష్ ఠాగుర్ శిక్షణతోనే ఈ స్థాయిలో ఉన్నామని, ప్రోత్సాహం అందిస్తే మరిన్ని విజయాలు సాధిస్తామంటున్నారు.

ప్రజావాణికి వినతులు, ఫిర్యాదులు

అటవీ అధికారులు బెదిరిస్తున్నరు..

– రెడ్డిపేట తండా, అన్నారం తండావాసులు, రామారెడ్డి మండలం

అన్నారం గ్రామ పరిధిలో కొన్నేళ్ల నుంచి సాగు చేస్తున్న పంట భూముల్లో అటవీ అధికారులు కాలువలు తీస్తున్నారు. వేసిన మక్కపంటను సైతం నాశనం చేశారు. సర్వేనంబర్ 381, 93, 411, 394, 395, 1179, 410 తదితర సర్వేనంబర్లలో అటవీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అటవీ భూమి అని అంటున్నారు. పంట భూముల వద్దే మా ఇండ్లు ఉన్నాయి. భూములు కోల్పోతే మాకు బతుకుదెరువు లేకుండా పోతుంది. రెవెన్యూ అటవీశాఖ అధికారులతో సర్వే జరిపించి న్యాయం చేయాలి.



చెరువు అలుగు ఎత్తు తగ్గించండి..

– రత్నాపూర్ రైతులు, ఎల్లారెడ్డి మండలం

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి చెరువు అలుగు పెంచడంతో రత్నాపూర్ శివారులోని 15 ఎకరాల పంట భూములు చెరువులో మునిగిపోయాయి. మా పంట పొలాలు నీట మునిగిపోవడంతో దిక్కుతోచకుండా ఉన్నాం. చెరువు అలుగు ఎత్తు తగ్గిస్తే మా భూముల వరకు నీరు రాకుండా ఉంటుంది. పరిశీలించి తగిన న్యాయం చేయాలి.



జనహితను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

కామారెడ్డి అర్బన్(కామారెడ్డి) : ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికే కాకుండా ప్రతిరోజు వచ్చి జనహితలో ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఆన్‌లైన్‌లో జిల్లాలో ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చని ఇటీవలే కలెక్టర్ ప్రకటించినా.. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. దీంతో జనహితను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. కలెక్టర్ సత్యనారాయణ, జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాలలు ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి ఫిర్యాదులు వచ్చాయి. కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అందజేసిన సమస్యల పరిష్కారానికి గాను గత వారం శాశ్వత జనహిత కేంద్రాన్ని ప్రారంభించారు. గతవారం, ఈవారం కలిపి 260 ఫిర్యాదుల వరకు రాగా వీటిలో అత్యధికంగా రెవెన్యూకు సంబంధించి 97, పంచాయితీరాజ్ 22 ఫిర్యాదులు, గ్రామీణాభివృద్ధికి సంబంధించి 22, మున్సిపల్‌కు సంబంధించి 14 ఫిర్యాదులు రాగా, 20 ఫిర్యాదులు మాత్రమే పరిష్కారమయ్యాయి.


సమస్య వింటున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

జనావాసాల మధ్య మాంసం వ్యర్థాలు..

– గ్రీన్‌సిటీ వాసులు, సిరిసిల్లారోడ్, కామారెడ్డి

కామారెడ్డి సిరిసిల్లా రోడ్‌లోని రేణుకాదేవి ఆలయం ఎదుట గ్రీన్‌సిటిలో యేడాది కాలంగా మాంసం విక్రయదారులు వ్యర్థాలను నివాసాల మధ్య పడేయడంతో దుర్గంధం వ్యాపిస్తుంది. కుక్కలు, పందులు పెరిగిపోయాయి. కుక్కల బెడద ఉంది. ఎన్నిసార్లు చెప్పినప్పటికి మాంసం విక్రయదారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదు. మాంసం విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి.

సహాయం అందించాలి..

– బుర్రి పద్మ, పోతంగల్ కలాన్, గాంధారి మండలం

నా భర్త బుర్రి శ్రీనివాస్‌రెడ్డి 2014 ఆగస్టు 27న పాముకాటుతో మృతిచెందాడు. ఆర్థిక పరిస్థితి బాగా లేదు. సీఎం సహాయ నిధి కోసం కోసం దరఖాస్తు చేసుకున్నా. ఇప్పటికి మంజూరు కాలేదు. ఆర్థిక సహాయమందించాలి.

ప్రమాదం చేసి పట్టించుకోవడం లేదు..

– ఎ.గోపాల్, మల్లాపూర్, మద్నూర్ మండలం

నా బిడ్డ అర్చన ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదువుకుంటుంది. ఇటుక లారీని పాఠశాల వద్ద నిలిపి ఫీల్డ్ ఆఫీసర్ మారుతి ఇటుకలు దింపుతుండగా నా బిడ్డపై ఇటుకలు పడి కాలు విరిగింది. చికిత్స కోసం ఖర్చులు ఇస్తామని ఇవ్వలేదు. ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి.

తండాకు రోడ్డు వేయాలి..

– సంతోష్, లేతమామిడి తండా, రాజంపేట మండలం

రాజంపేట మండలం గుండారం గ్రామపంచాయితీ పరిధిలో లేత మామిడి తండాకు రోడ్డు లేక తండా వాసులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విజ్ఞప్తులు చేసినప్పటికి రోడ్డు వేయడం లేదు. గుండారం వాగు పారినప్పుడు ఇబ్బందులు పడుతున్నాం. రహదారి నిర్మించి సమస్య తీర్చాలి.

పాసుబుక్‌లో నమోదు చేయడం లేదు..

– వి.రాజేశ్వర్‌రావు, సంగోజివాడి, తాడ్వాయి మండలం

సంగోజివాడి శివారులో ఉన్న నా భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఉన్నప్పటికి నా ముగ్గురు కొడుకుల పేరిట భూమిని 2004 సంవత్సరంలో బదలాయించారు. పంటరుణం కూడా పొందాను. ప్రస్తుతం పహానీ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. రెవెన్యూ అధికారులకు విన్నవించినప్పటికి పట్టించుకోవడం లేదు. విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.


ఫిర్యాదులు, వినతులు స్వీకరిస్తున్న నిజామాబాద్ ఇంచార్జ్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, అధికారులు

ఇందూరులో 46 ఫిర్యాదులు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్) : కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణికి 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఇంచార్జ్ కలెక్టర్ రవీందర్ రెడ్డి, డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ శ్రీధర్‌లు వినతులను స్వీకరించారు.

రుణం మంజూరు చేయాలి..

2014–15 సంవత్సరానికి గాను బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు సంబంధించిన నిధులు మంజూరు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. 7వేల మందికి, 150 సొసైటీలకు రుణం మంజూరైందని కానీ నిధులు రాలేదన్నారు.

ఆర్మూర్ గురుకుల పాఠశాలలో సమస్యలు..

ఆర్మూర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో సమస్యలు తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్‌కు వచ్చారు. 320 మంది విద్యార్థులకు తొమ్మిది మంది టీచర్లే ఉన్నారని, దీంతో సిలబస్ పూర్తి కాలేదన్నారు. టీచర్ల కొరత, వసతులు కల్పించాలని కోరారు.

డీజేలకు అనుమతివ్వాలి..



గణేశ్ మండపాల వద్ద, నిమర్జన కార్యక్రమాల్లో డీజే, సౌండ్ సిస్టంకు అనుమతివ్వాలని, ఇందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని కోరుతూ... సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండపాల వద్ద కరెంట్ బిల్లును ప్రభుత్వమే భరించాలని, గణేశ్ మండలపాల వద్ద ఆధార్ కార్డులు, వివరాల సేకరణ చేయకుండా చూడాలన్నారు. హిందువుల పండగకు ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని, ఆనందంగా జరుపుకునే పండగకు అధికారులకు సహకరించాలన్నారు. అలాగే నిమర్జన సమయంలో ఇబ్బందులు లేకుండా రోడ్లకు మరమ్మతులు చేయించాలని కోరారు.

క్వారీని రద్దు చేయాలి..

క్వారీని రద్దు చేయాలని కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ పాలక వర్గసభ్యులు కలెక్టరేట్‌కు వచ్చారు. అనంతరం ఇంచార్జ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి గ్రామ సర్పంచ్ హసి మాట్లాడుతూ... నర్సాపూర్ పోతుగుట్ట వద్ద సర్వే నెంబర్ 53లో గ్రామ పంచాయతీ అనుమతి, తీర్మాణం లేకుండా క్వారీని నడుపుతున్నారు. చట్ట విరుద్ధంగా జనావాసాల మధ్య క్వారీని నడపుతున్నారు. దీంతో ప్రజలు, పంట పొలాలకు హాని కలుగుతుంది. ఇదే దారిలో హనుమాన్ ఆలయం, పాఠశాలల ఉండడంతో బాంబు పేలుళ్లతో అక్కడికి వెళ్లడానికి భయపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన క్వారీని తొలగించడానికి చర్యలు చేపట్టాలి.



కుల బహిష్కరణ చేశారు..



కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ మోర్తాడ్ మండలం గాండ్ల పేట్ గ్రామానికి చెందిన ఓ కుటుంబ సభ్యులు కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఇంటి పెద్ద గంగు మాట్లాడుతూ... కూరుతు రమ్య ప్రేమ వివాహం చేసుకుందని, భర్త వేధింపుల కారణంగా కుల పెద్దలతో మాట్లాడి భర్తతో కలిసి పంచాయతీ చేశారని, ఇందుకు కులపెద్దలు అన్యాయంగా రమ్యకు రూ.80వేల జరిమానా విధించారని చెప్పారు. కూతురికి జరిగిన అన్యాయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై ఎలాంటి జరిమాన కట్టవద్దని చెప్పారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కులపెద్దలు మా కుటుంబాన్ని కుల బహిష్కరణ చేశారని తెలిపారు. కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకుని తన కుటుంబానికి న్యాయం చేయాలని ఇంచార్జ్ కలెక్టర్‌ను రమ్య వేడుకుంది.

ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేయాలి..

మంచిప్ప వద్ద నూతనంగా ప్రతిపాదించిన ప్రాజెక్టు నిర్మాణాన్ని రద్దు చేసి గతంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నమూనా ప్రకారం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ... మంచిప్ప కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు గ్రామాల బాధితుల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కమిటీ చైర్మన్ గోవూరు భూపతిరెడ్డి మాట్లాడుతూ... మంచిప్ప వద్ద చేపట్టే ప్రాజెక్టు నిర్మాణంతో అమ్రాబాద్ పంచాయతీ పరిధిలోని నాలుగు తండాలు, బైరాపూర్ పంచాయతీ పరిధిలోని నాలుగు తండాలు, మంచిప్ప గ్రామం ముంపునకు గురవుతున్నాయన్నారు. తాతల కాలం నాటి నుంచి ఇక్కడే స్థిరనివాసం ఏర్పర్చుకున్నామని, ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రాజెక్టు నిర్మాణంతో తమకు నష్టం జరుగుతుందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నమూనా ప్రకారమే ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఎలాంటి నష్టం ఉండదన్నారు.

